తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ర్: దర్శం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శనివారం

30 ఆగస్టు 2025

సంపుటి : 10

సంచిక : 3

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna


## నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ

- కాళేశ్వరం, బీసీ రిజర్వేషన్లపై చర్చ
- ఏర్పాట్లను సమీక్షించిన స్పీకర్



హైదరాబాద్,

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు శనివారం నుంచి అంటే.. ఆగస్టు 30వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై చర్చించ నున్నారు. తొలిరోజు దివంగత జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు సంతాపం ప్రకటిస్తారు. నేటి నుండి ప్రారంభం కానున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాల నేపథ్యంలో నిర్వాహణ, వసతులు, భద్రతా -మిగతా 2 లో



## జపాన్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం

- చంద్రయాన్ మిషన్ కోసం కలసి పరిశోధనలు
- ప్రధాని పర్యటన సందర్భంగా రెండు దేశాల అంగీకారం

న్యూఢిల్లీ

అంతరిక్షరంగంలో గొప్ప విజయాలు సాధిస్తోన్న భారత్ కీలక భాగస్వామ్యాన్ని కుదుర్చుకుంది. చంద్రుడిపై పరిశోధనల కోసం చేపట్టే చంద్రయాన్-5 మిషన్ కోసం జపాన్‌తో కలిసి పనిచేయనుంది. ఇందుకోసం ఇరుదేశాల అంతరిక్ష సంస్థలు కలిసి పనిచేస్తాయని ప్రధాని మోదీ వెల్లడించారు. రెండు ఆసియా దేశాల మధ్య పెరుగుతోన్న వ్యూహాత్మక, శాస్త్రీయ భాగస్వామ్యానికి ఈ ప్రకటన నిదర్శనంగా కనిపిస్తోంది. ఆర్థిక సహకారం, ఆరోగ్యం, ఏఐ, సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంపొందించుకోవడంపై ఇరు దేశాల ప్రధానులు ఈ పర్యటనలో భాగంగా ప్రధానంగా దృష్టిసారించారు. చంద్రయాన్-5 మిషన్ చంద్రుడి ఉపరితలం, పర్యావరణంపై శాస్త్రీయ అవగాహనను పెంచుతుందని భావిస్తున్నారు. జపాన్ తో కలిసి పనిచేయడం -మిగతా 2 లో



## లంబాడీ, సుగాలీ, బంజారాలు ఎస్టీలు కాదు

- వారిని జాబితా నుంచి తొలగించాలని పిటిషన్
- విచారణ చేపట్టిన సుప్రీం...
- కేంద్ర, రాష్ట్రాలకు నోటీసులు

న్యూఢిల్లీ,

లంబాడీ, సుగాలీ, బంజారాలను ఎస్టీ జాబితాలోనుంచి తొలగించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు కాగా, దీనిపై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణ జరిపింది. కేంద్రం, తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. లంబాడీ, సుగాలీ, బంజారాలను ఎస్టీ జాబితాలో చేర్చటంపై గతంలో తెలంగాణ హైకోర్టులో తెల్లం వెంకట్రావు పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. దీంతో హైకోర్టు -మిగతా 2 లో

## విద్యా బోధనలో నాణ్యత పెంచాలి

### అన్ని విద్యా సంస్థల్లో ఫేషియల్ రికగ్నేషన్

- మెరుగైన బోధన దిశగా ప్రమాణాలు
- ప్రభుత్వ విద్యా సంస్థలో చదువుతున్న వారిలో 90 శాతానికి పైగా బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలే
- బాలికలకు మహిళా కౌన్సెలర్లను నియమించాలి
- విద్యాశాఖపై ఐసీసీలో సీఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్,

పాఠశాలలు మొదలు విశ్వ విద్యాలయాల వరకు ప్రతి విద్యా సంస్థలోనూ మెరుగైన బోధన సాగాలని.. విద్యా బోధనలో నాణ్యత ప్రమాణాలు మరింతగా పెంచాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రొఫెషినల్ కోర్సులు బోధించే కళాశాలల్లో విద్యార్థులు, బోధన సిబ్బందికి ఫేషియల్ రికగ్నేషన్ తప్పనిసరి చేయాలని సీఎం ఆదేశించారు. పాఠశాల నుంచి విశ్వవిద్యాలయాల వరకు విద్యా బోధనలో నాణ్యతా ప్రమాణాలు మరింత పెంచాలని రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. ముఖ గుర్తింపుతో హాజరు శాతం మెరుగవడంతో పాటు- ప్రొఫెషనల్ విద్యాసంస్థల్లో లోటు-పాట్లను అరికట్టవచ్చన్నారు. విద్యాశాఖపై -మిగతా 2 లో






## తీరనున్న యూరియా కష్టాలు

- ఫలించిన రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల వెల్లడి

హైదరాబాద్,

యూరియా కోసం ఎదురు చూస్తోన్న రైతులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు శుభవార్త చెప్పారు. యూరియా సరఫరా కోసం రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఫలిస్తున్నాయని.. ఇందులో భాగంగానే వచ్చే రెండు రోజుల్లో గద్వాల, పెద్దపల్లి, జగిత్యాల, వరంగల్, సనత్ నగర్, జడ్చర్ల, కరీంనగర్, పందిళ్లపల్లి, గజ్వేల్, -మిగతా 3 లో



## భారత్ మూల్యం చెల్లించుకుంటోంది..

- త్వరలో మీకు అదే గతి..
- రష్యా ఆయిల్ కొనుగోళ్లపై అమెరికా సెనేటర్

న్యూఢిల్లీ,

అమెరికా సెనేటర్ లిండ్సే గ్రాహం సంచలన వ్యాఖ్యలు చేశారు. రష్యాకు మద్దతిచ్చి భారత్ మూల్యం చెల్లించుకుంటోందని వ్యాఖ్యానించారు. మిగతా దేశాలు కూడా త్వరలోనే భారీ మూల్యం చెల్లించుకుంటాయని హెచ్చరించారు.రష్యా నుంచి డిస్కౌంట్‌పై చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో భారత్‌పై అమెరికా 50 శాతం సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ఉక్రెయిన్‌తో యుద్ధంలో రష్యాపై ఒత్తిడి తెచ్చేందుకే భారత్‌పై సెకండరీ టారిఫ్‌లు విధించినట్లు ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇటీవలే తెలిపారు. ఈ వ్యవహారంపై అమెరికా సెనేటర్ లిండ్సే గ్రాహం తాజాగా స్పందించారు. ఈ మేరకు రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న దేశాలకు కీలక హెచ్చరికలు చేశారు. భారత్, చైనా, బ్రెజిల్ వంటి దేశాలు రష్యా నుంచి చౌకగా చమురు -మిగతా 2 లో

## 21 ఏళ్ల వయసులోనే రాజకీయ ఆలోచనలు

- కమ్యూనిస్ట్ భావజాలం ప్రభావంతో ముందుకు
- 2019 ఎన్నికల్లో ఓటమి వల్ల గుణపాఠం
- విశాఖలో 'సేనతో సేనాని' కార్యక్రమంలో పవన్



విశాఖపట్టణం,

తాను 21 సంవత్సరాల వయసులోనే రాజకీయ ఆలోచనలు మొదలుపెట్టాను అని, అప్పుడే కమ్యూనిజం చదివాను అని ఏపీ డిప్యూటీ- సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చెప్పారు. 2019 ఎన్నికల్లో ఓడిపోయినందుకు ఆనందంగా ఫీల్ అయ్యాను అని, ఆ భగవంతుడు కష్టాలు ఎలా ఉంటాయో తనకు చూపించాడన్నారు. ఏ పని ఎందుకు చేస్తానో తన కారణాలు తనకు ఉంటాయని, కొన్ని కఠినమైన -మిగతా 2 లో

## దెబ్బతిన్న పంచాయితీరాజ్ రోడ్ల పునరుద్ధరణ

- తాత్కాలిక మరమ్మత్తుల కోసం రూ.22.71 కోట్లు
- శాశ్వత మరమ్మత్తుల కోసం రూ.352 కోట్లు అవసరం
- పంచాయితీ అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష



హైదరాబాద్,

రాష్ట్రంలో భారీ వర్షాలకు దెబ్బతిన్న పంచాయతీరాజ్ రహదారులను వీలైనంత త్వరగా పునరుద్ధరించాలని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలకు రహదారులు దెబ్బతిన్న నేపథ్యంలో సీతక్క పంచాయతీరాజ్ ఇఎన్‌సి ఎన్.అశోక్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులతో శుక్రవారం టెలికాన్ఫరెన్స్ -మిగతా 2 లో

## ఉత్తరాఖండ్‌లో మరోమారు క్లౌడ్ బరస్ట్

### కుండపోత వర్షాలతో పలు గ్రామాలు అతలాకుతలం



న్యూఢిల్లీ,

ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ వర్షాలతో వాగులు, వంకలు, నదులు పొంగిపొర్లు తున్నాయి. ఉత్తరాఖండ్ లోని రుద్రప్రయాగ్, చమోలీ జిల్లాల్లో కురుస్తున్న కుండపోత వర్షం పలు గ్రామాలను ముంచెత్తుతోంది. ఉత్తరాఖండ్‌లో తాజాగా మరోసారి క్లౌడ్ బరస్ట్ సంభవించింది. ఈ విపత్తులో పలువురు ప్రాణాలు కోల్పోగా పలుచోట్ల ఇళ్లు కూలడంతో పదుల సంఖ్యలో ప్రజలు శిథిలాల కింద చిక్కుకున్నారు. మోపాటా ప్రాంతంలో భారీ వరదల్లో ఇద్దరు కొట్టుకుపోగా.. పశువుల కొట్టం కూలడంతో దాదాపు 20 పశువులు జలసమాధి అయ్యాయి. మేఘ విస్ఫోటం కారణంగా రుద్రప్రయాగ్‌లోని అలకనంద, మందాకిని నదుల నీటి మట్టాలు భారీగా పెరుగుతున్నాయి. రుద్రప్రయాగ్‌లోని హనుమాన్ ఆలయం పూర్తిగా వరద నీటిలో మునిగిపోయింది. -మిగతా 2 లో

## జిఎస్టీ రేట్ రేషనలైజేషన్‌తో రెవెన్యూపై ప్రభావం

### రాష్ట్రాలు బలపడితేనే..దేశం పటిష్టంగా ఉంటుంది



- జిఎస్టీ నష్టాలకు కేంద్రమే ప్రత్యామ్నాయం చూడాలి
- తెలంగాణ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క డిమాండ్

న్యూఢిల్లీ,

:రేట్ రేషనలైజేషన్ పేరుతో రాష్ట్రాలకు రెవెన్యూ తగ్గే ప్రమాదం ఉందని డిప్యూటీ-సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఫెడరల్ స్ఫూర్తితో కేంద్రం వ్యవహరించాలని అన్నారు. ఢిల్లీలో జరిగిన సమావేశంలో జిఎస్టి రేషనలైజేషన్ అంశంపై సుదీర్ఘ చర్చ జరిగిందన్నారు. ఈ సందర్భంగా భట్టి మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులు బాగేంటేనే.. దేశం బాగుంటుందని తెలియజేశారు. రేషనలైజేషన్ ను ఆహ్వానిస్తూనే రాష్ట్రాలకు జరిగే నష్టానికి..పరిహారం చెల్లించే మార్గాలను -మిగతా 2 లో

## ఆర్థిక పరిస్థితిపై తప్పుదోవ పట్టిస్తున్న ప్రభుత్వం

- కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి రాష్ట్ర రుణభారాన్ని ఎక్కువ చేసి చూపిస్తుంది
- రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాలని డిమాండ్
- ఎక్స్ వేదికగా కేటీఆర్ విమర్శలు



హైదరాబాద్

రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. రాష్ట్రం ప్రతి నెలా రూ.7,000 కోట్ల రుణ వడ్డీ చెల్లిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అయితే, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) -మిగతా 2 లో

తరంగాలు జాతీయ దిన పత్రిక
RNI. TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ

(మొదటి తరువాయి)

ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసుశాఖ ఉన్నతాధికారుల తో శాసనసభ భవనంలోని స్పీకర్ ఛాంబర్ లో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ముందస్తు సమావేశం నిర్వహించారు. శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , డిప్యూటీ- చైర్మన్ శ్రీ బండా ప్రకాష్ ముదిరాజ్ ,లెజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెక్రటరీ రఘునందన్ రావు, అడిషనల్ సెక్రటరీ (ఫైనాన్స్)- రాయ రవి, డైరెక్టర్ (ప్రోటోకాల్)- శివలింగయ్య హాజరయ్యారు. హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ- రవి గుప్తా, మహేష్ భగవత్, విక్రమ్ సింగ్ మాన్, సైబరాబాద్,రాచకొండ కమిషనర్లు సుధీర్ బాబు, అవినాష్ మహంతి, ఇంటెలిజెన్స్ ఐజి- కార్తికేయ, అసెంబ్లీ ఛీఫ్ మార్షల్- కర్ణాకర్, కౌన్సిల్ చీఫ్ మార్షల్ సంజీవ రెడ్డిలు హాజరయ్యారు.

## జపాన్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం

(మొదటి తరువాయి)

ద్వారా అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించుకునే వీలు కలగనుంది. ఇదిలాఉంటే.. చంద్రుడిపై పరిశోధనల కోసం చేపట్టే చంద్రయాన్-5 మిషన్‌కు కొన్నినెలల క్రితం కేంద్రం ఆమోదం తెలిపింది. 2023లో ప్రయోగించిన చంద్రయాన్-3లో భాగంగా 25 కిలోల ప్రజ్ఞాన్ రోవర్‌ను జాబిల్లిపై దించామని ఆ సందర్భంగా ఇస్రో ఛైర్మన్ పేర్కొన్నారు. చంద్రయాన్-5లో మాత్రం 250 కిలోల రోవర్‌ను చంద్రుడి ఉపరితలంపై ల్యాండ్ చేస్తామన్నారు. జపాన్‌తో కలిసి ఈ ప్రాజెక్టును చేపడతామని వెల్లడించారు. ఇప్పుడు దీనిపై మోదీ స్వయంగా ప్రకటన చేశారు. ఇక, జాబిల్లి నుంచి నమూనాలను భూమికి రప్పించేందుకు ఉద్దేశించిన చంద్రయాన్-4 మిషన్‌ను 2027లో ప్రయోగించనున్నారు.

## తీరనున్న యూరియా కష్టాలు

(మొదటి తరువాయి)

మిర్యాలగూడ, నాగిరెడ్డిపల్లికి 21,325 మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని తెలిపారు. 2025, సెప్టెంబర్ మొదటి వారంలోగా గంగవరం, దామ్ర, కరాయికల్ పోర్టుల నుంచి మరో 29,700 మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని చెప్పారు. పోర్టుల నుంచి ఆదిలాబాద్, జడ్చర్ల, గద్వాల, వరంగల్, మిర్యాలగూడ, పందిళ్లపల్లి, సనత్ నగర్, గజ్వేల్ ప్రాంతాలకు యూరియా చేరుకుంటుందని.. అక్కడి నుంచి డిమాండ్ పరంగా జిల్లాలకు పంపిణీ చేస్తామని తెలిపారు. గత రెండు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షం కురిసిన విషయం తెలిసిందే. ఈ వర్షానికి రాష్ట్రంలోని చాలా జిల్లాలో తీవ్రంగా పంట దెబ్బతిన్నది. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రంలోగా పంట నష్టంపై సమగ్ర నివేదిక అందించాలని అధికారులను మంత్రి తుమ్మల ఆదేశించారు. బృందాలుగా ఏర్పడి జిల్లాలలో పర్యటించి, పంట నష్టం వివరాలను సేకరించాలని అధికారులకు సూచించారు. ఈ మేరకు వరద ప్రభావిత జిల్లా కలెక్టర్లతోమంత్రి తుమ్మల మాట్లాడారు. తెలంగాణ కాంగ్రెస్ నేతల ఒత్తిడి వల్ల కేంద్ర ప్రభుత్వం యూరియాను సరఫరా చేసిందని పేర్కొన్నారు. యూరియా కొరతతో కొంతమంది రాజకీయలు చేశారని మండిపడ్డారు. యూరియాను త్వరలోనే అన్ని జిల్లాలకు సరఫరా చేస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా సాయంత్రం వరదల పంట నష్టంపై సమావేశం నిర్వహిస్తారని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

## భారత్ మూల్యం చెల్లించుకుంటోంది..

(మొదటి తరువాయి)

కొనుగోలు చేసి ఉక్రెయిన్‌పై మాస్కో యుద్ధాన్ని ముందుకు తీసుకెళ్తున్నాయని విమర్శించారు. ఈ చర్యల కారణంగా అమాయకపు ప్రజలు, పిల్లలు మరణిస్తుంటే.. మీరు ఎలా ఫీలవుతున్నారు..? అంటూ ప్రశ్నించారు. రష్యా చమురు కొనుగోలు ఫలితంగా భారత్ ఇప్పటికే మూల్యం చెల్లించుకుంటోందని వ్యాఖ్యానించారు. మాస్కోతో వ్యాపారం కొనసాగిస్తే ఇతర దేశాలకు కూడా త్వరలోనే ఇలాంటి పరిణామాలే ఎదురవుతాయని లిండ్సే గ్రాహం తీవ్రంగా హెచ్చరించారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. కీవ్‌పై రష్యా క్షిపణి దాడిలో 23 మంది ఉక్రెయిన్ వాసులు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో లిండ్సే వ్యాఖ్యలు రావడం గమనార్హం.

## దెబ్బతిన్న పంచాయితీరాజ్ రోడ్ల పునరుద్ధరణ

(మొదటి తరువాయి)

నిర్వహించారు. దెబ్బతిన్న రహదారుల వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 1291 ప్రాంతాల్లో రహదారులు, కల్వర్టులు దెబ్బతిన్నట్లు- ఇంజినీరింగ్ అధికారులు మంత్రికి నివేదించారు. వీటి తాత్కాలిక మరమ్మత్తుల కోసం రూ.22.71 కోట్లు-, శాశ్వత మరమ్మత్తుల కోసం రూ.352 కోట్లు-, మొత్తంగా గ్రామీణ రహదారుల పునరుద్ధరణకు రూ.374.71 కోట్లు- అవసరమని ప్రాథమికంగా అంచనా వేసినట్లు- తెలిపారు. మొత్తం 22 గ్రామాలకు రాకపోకలు దెబ్బతినగా, వాటిలో 14 గ్రామాలకు తాత్కాలికంగా రహదారులను పునరుద్ధరించామని వెల్లడించారు. మిగిలిన గ్రామాలకు పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నట్లు- ఇఎన్‌సి అశోక్ మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజలకు రవాణా ఇబ్బందులు లేకుండా వీలైనంత త్వరగా రహదారుల పునరుద్ధరణ పనులు చేపట్టాలని ఆదేశించారు. రాకపోకలు పూర్తిగా దెబ్బతిన్న గ్రామాలకు యుద్ధ ప్రాతిపదికన రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. వర్షాలకు తడిచి కూలే ప్రమాదం ఉన్న పంచాయతీరాజ్ భవనాలను తక్షణం ఖాళీ చేయించాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు వేగంగా చేపట్టాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

## జిఎస్టీ రేట్ రేషనైలేజేషన్‌తో రెవెన్యూపై ప్రభావం

(మొదటి తరువాయి)

కేంద్రం ఆలోచించాలని కోరారు. సెప్టెంబర్ 3న మరోసారి ఢిల్లీలో 8 రాష్ట్రాల ఆర్థిక మంత్రులు, జిఎస్టి కౌన్సిల్ సమావేశంలో తమ డిమాండ్లు లేవనెత్తాలని కేంద్రం నిర్ణయం తీసుకోవాలని భట్టి విక్రమార్క సూచించారు. జీఎస్టీ సంస్కరణలతో తెలంగాణ రాష్ట్రానికి రూ.7వేల కోట్లు- నష్టం వస్తుందని అంచనా ఉన్నట్లు- మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. దిల్లీలో జరిగిన 'జీఎస్టీ సంస్కరణలపై ప్రతిపక్ష పార్టీ పాలిత రాష్ట్రాల సమావేశం'లో ఆయన పాల్గొన్నారు. తెలంగాణ తరపున భట్టి విక్రమార్క హాజరుకాగా.. తమిళనాడు, కర్ణాటక, కేరళ, పశ్చిమ బెంగాల్, పంజాబ్, ఝూర్ఖండ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల ఆర్థిక మంత్రులు హాజరయ్యారు. జీఎస్టీ సంస్కరణలతో కలిగే నష్టానికి పరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా మంత్రులు డిమాండ్ చేశారు. కొత్త జీఎస్టీ ప్రతిపాదనలతో మొత్తంగా రూ.2లక్షల కోట్ల వరకు నష్టం వాటిల్లుతుందని అంచనా వేశారు. జీఎస్టీ కౌన్సిల్ భేటీలో తమ ప్రతిపాదనలు సమర్పిస్తామని చెప్పారు.

# విద్యా బోధనలో నాణ్యత పెంచాలి

(మొదటి తరువాయి)

ఐసీసీలో సీఎం సమీక్ష నిర్వహించారు. విద్యాశాఖ పరిధిలో అదనపు గదులు, వంట గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణం వేర్వేరు విభాగాలు చేపట్టడం సరికాదని సీఎం అభిప్రాయపడ్డారు. నిర్మాణాల నాణ్యతా ప్రమాణాలు, పర్యవేక్షణ, నిధుల మంజూరు, జవాబుదారీతనం కోసం ఒకే విభాగం కింద ఉండాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం బిల్లుల చెల్లింపును గ్రీన్ ఛానల్‌లో చేపట్టాలని.. ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. కం-టైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలని తెలిపారు. కంటైనర్లపై సోలార్ ప్యానెళ్లతో అవసరమైన విద్యుత్ వినియోగించుకోవచ్చని సూచించారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అవసరమైతే కాంట్రాక్టు పద్ధతిలో వ్యాయామ ఉపాధ్యాయులను నియమించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న విద్యా, సంక్షేమ వసతుల అభివృద్ధి సంస్థ కిందనే రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థల నిర్మాణాలు కొనసాగాలని సీఎం ఆదేశించారు. ఈ సంస్థకు అవసరమైన ఇంజినీరింగ్, ఇతర సిబ్బందిని ఇతర విభాగాల నుంచి వెంటనే డిప్యూటేషన్‌పై తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపును గ్రీన్ ఛానల్‌లో చేపట్టాలని... ఈ విషయంలో ఎటువంటి అలసత్వం చూపొద్దని సీఎం అన్నారు. తెలంగాణలోని మహిళా కళాశాలలు, బాలికల పాఠశాలల్లో మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. కం-టైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలని.. కం-టైనర్లపైన సోలార్ ప్యానెళ్లతో అవసరమైన విద్యుత్ వినియోగించుకోవచ్చని సీఎం తెలిపారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. అవసరమైతే కాంట్రాక్ట్ పద్ధతిన వ్యాయామ ఉపాధ్యాయులను నియమించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను సీఎం ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద పాఠశాలల్లో పారిశుద్ధ్య పనులకు సంబంధించిన బిల్లులు తక్షణమే విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. సంక్షేమ గురుకుల పాఠశాలల్లోని బాలికలకు వివిధ అంశాలపై కౌన్సెలింగ్ ఇచ్చేందుకు మహిళా కౌన్సెలర్లను నియమించాలని సీఎం సూచించారు. విద్యా రంగంపై పెడుతున్న ఖర్చును తాము ఖర్చుగా కాక పెట్టు-బడిగా చూస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. యంగ్ ఇండియా ఇంటెగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్లతో పాటు- విద్యా రంగం అభివృద్ధికి తీసుకునే రుణాలను ఎఫ్ఆర్‌బీఎం పరిమితిలో లేకుండా చూడాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేశారని సీఎం తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న వారిలో 90 శాతానికి పైగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలే ఉన్నారని, ఈ విషయాన్ని నిర్ధారించేందుకు గత పదేళ్లలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివిన వారి వివరాలపై నివేదిక రూపొందించాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యా శాఖ సంచాలకుడు నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీ, సుగాలీ, బంజారాలు ఎస్టీలు కాదు

(మొదటి తరువాయి)

నిర్ణయాన్ని సవాలు చేస్తూ తెల్లం వెంకట్రావు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. లంబాడీ, సుగాలీ, బంజారాలను ఎస్టీ జాబితాలో నుంచి తొలగించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. లంబాడీ, సుగాలీ, బంజారాలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా మెరుగైన స్థానంలో ఉన్నారని పిటీషన్‌లో తెల్లం వెంకట్రావు పేర్కొన్నారు. వారిని ఎస్టీ జాబితాలో చేర్చడం వల్ల కోయ సామాజిక వర్గానికి అన్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. శుక్రవారం జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. ఈ నేపథ్యంలోనే సుప్రీంకోర్టు ధర్మాసనం కేంద్రం, తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఎస్టీ జాబితా నుంచి వారిని తొలగించాలని కోరుతూ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, మాజీ ఎంపీ సోయం బాపురావు, మరికొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పిటిషనర్ల తరపున సుప్రీం కోర్టులో సీనియర్ అడ్వకేట్ అల్లంకి రమేష్ పిటిషన్ దాఖలు చేశారు. బంజారా, లంబాడాలు, సుగాలీలు గిరిజనులు కారని, 1976 వరకు ఉమ్మడి ఏపీలోని తెలంగాణ జిల్లాల్లో వారిని ఎస్టీలుగా పరిగణించలేదని, ఇతర రాష్ట్రాల నుంచి వారు తెలంగాణకు వచ్చి, అప్పటి నుంచి గిరిజనుల హక్కులను కొల్లగొడుతున్నారని పిటిషనర్లు తమ పిటిషన్ లో పేర్కొన్నారు. వాస్తవానికి మొదట బంజారా, లంబాడా, సుగాలీలు బిసి జాబితాలో ఉన్నారని కోర్టులో వేసిన పిటిషన్ లో తెలిపారు. పిటిషన్ విచారణ జరిపిన సుప్రీంకోర్టు జస్టిస్ జె కె మహేశ్వరి, జస్టిస్ బిష్ణోయ్ ధర్మాసనం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీ-సులు జారీ చేసింది. పూర్తి వివరాలతో రిజైండర్ దాఖలు చెయ్యాలని ఆదేశాలు జారీ చేసింది.

# 21 ఏళ్ల వయసులోనే రాజకీయ ఆలోచనలు

(మొదటి తరువాయి)

నిర్ణయాలు కూడా తాను తీసుకోగలను అని తెలిపారు. సినిమా వలనే తాను ఇంత మందికి చేరువయ్యాను అని పవన్ స్పష్టం చేశారు. విశాఖలో 'సేనతో సేనాని' కార్యక్రమం జరుగుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా రెండో రోజు జనసైనికులు, వీర మహిళలతో పవన్ సమావేశం అయ్యారు.జనసైనికులు, వీర మహిళల సమావేశంలో జనసేనాని పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... 'గత ప్రభుత్వం డబ్బులు పోగేసుకుంటే.. నేను మాటలు పోగేసుకుంటున్నాను. చూడటానికి నేను మీకు దూరంగా ఉన్నా. జనసేన పార్టీలో భావజాలం మన అందరినీ దగ్గర చేసింది. మొదట్లో ఉద్దానం సమస్య నాకు తెలియదు. కొంతమంది నా దృష్టికి తీసుకొచ్చారు. ఉద్దానం లాంటి సమస్య పరిష్కారం కావాలి అంటే సోషియో పొలిటికల్ కమిట్‌మెంట్ కావాలి. నా దృష్టికి ఏదైనా సమస్య వస్తే దాన్ని లాజికల్ ఎండ్ వరకు తీసుకెళ్తా. ఉద్దానం సమస్య పైనా అలాగే పని చేశాం' అని చెప్పారు. సినిమా వలనే నేను ఇంత మందికి చేరువయ్యాను. నేను ఎవరినీ కలవను అని అనుకుంటారు.. అది ఫిజికల్లీ ఇంపాసిబుల్. పార్టీ పెట్టిన కొత్తలో జనం తాకిడి.. ఓ సినిమా ఫంక్షన్ మాదిరి ఉండేది. నా భావాలేంటి, వీళ్లు ఇలా మీద పడిపోతున్నారేంటి అనుకునేవాడిని. జనం మీద పడడం నాకు పెద్ద అడ్డంకిగా మారింది. అన్నా మీకోసం కోసుకున్నాం, రక్తం చిందించాం అంటే అది మీ పర్సనల్. 2019 ఎన్నికల్లో ఓడిపోయినందుకు ఆనందంగా ఫీల్ అయ్యాను. భగవంతుడు నాకు కష్టాలు ఎలా ఉంటాయో చూపించాడు. 2019లో చాలా అవమానకరమైన ఓటమి చెందాను. ఏ పని ఎందుకు చేస్తానో నా కారణాలు నాకు ఉంటాయి. కొన్ని కఠినమైన నిర్ణయాలు కూడా తీసుకోగలను' అని పవన్ కళ్యాణ్ తెలిపారు. నా 21 సంవత్సరాల వయసులోనే రాజకీయ ఆలోచనలు మొదలుపెట్టాను, కమ్యూనిజం చదివాను. 2019లో ఓడిపోయినప్పుడు అందరూ నవ్వుతారని నాకు తెలుసు. ఓడిపోయాక మిగతా వారిని ట్రాక్లో పెట్టడానికి చాలా కష్టపడ్డాను. అవమానాలు పడేవాడు, ఆశలు గుండె నిండా నింపుకున్నవాడు ముందుకు వెళ్లలేడు. ఆశయాలు గుండెల్లో నింపుకుంటేనే ముందుకెళ్తారు. 2019 ముందు నాదెండ్ల మనోహర్ మాజీ స్పీకర్, జనసేన పీఏసీ చైర్మన్ మాత్రమే. కానీ ఇప్పుడు మంత్రి అయ్యారు, ఆ స్థాయికి మనం ఎదిగాం. జనసేన ఆడవాళ్లు పేరంటాలకు వచ్చేవారు కాదు, పోరాటాల కోసం ముందుకు వెళ్లేవారు. వీర మహిళలకు కత్తి స్వామి నేర్పించాలని అనిపిస్తుంది. ఒక్కోసారి క్లాసులు పెడదామని కూడా అనిపించింది' అని జనసేనాని పవన్ చెప్పుకొచ్చారు. ఉదయం పార్టీ ఆవిర్భావం నుండి కష్టపడి పనిచేసిన ముఖ్య కార్యకర్తలతో పవన్ సమావేశమయ్యారు. మధ్యాహ్నం జనసైనికులు, వీరమహిళలు, పార్టీ అనుబంధ విభాగాల ప్రతినిధులతో భేటీ- అయ్యారు. పార్టీ అభివృద్ధి, భవిష్యత్ కార్యాచరణ, కూటమి సహకారం వంటి అంశాలపై చర్చించి.. వారి వద్ద నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు.

# ఆర్థిక పరిస్థితిపై తప్పుదోవ పట్టిస్తున్న ప్రభుత్వం

(మొదటి తరువాయి)

నివేదిక ఈ వాదన తప్పు అని తేల్చిందని స్పష్టం చేశారు. వాస్తవానికి, గత నాలుగు నెలల్లో సగటు-నెలవారీ వడ్డీ చెల్లింపు కేవలం రూ.2,300 కోట్లు-మాత్రమేనని (4 నెలల్లో రూ.9,355 కోట్లు-) పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఉద్దేశపూర్వకంగా రాష్ట్ర రుణభారాన్ని ఎక్కువ చేసి చూపిస్తుందని విమర్శించారు. తెలంగాణ ప్రజలను తప్పుదారి పట్టించే ఈ దుష్ప్రచారాన్ని వెంటనే ఆపాలని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రజల జీవనం స్తంభించిపోయిందని కెటిఆర్ అన్నారు. ఈ వర్షాల వల్ల పెద్ద ఎత్తున ప్రాణ, ఆస్తినష్టం జరిగిందని, ప్రజలు సహాయం కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ప్రజల కష్టాలను పట్టించుకోకుండా, విలాసవంతమైన, లాభదాయకమైన ప్రాజెక్టులపై సమీక్షలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. రూ.3,50,000 కోట్ల 2036 ఒలింపిక్స్ నిర్వహణ, రూ.1,50,000 కోట్ల మూసీ సుందరీకరణ, రూ. 225 కోట్ల హైదరాబాద్ బీచ్ ప్రాజెక్టుల గురించి చర్చలు జరుపుతున్నారని పేర్కొన్నారు. ప్రజల గోడును గాలికొదిలేసి, డబ్బు సంపాదించే పనులపైనే రేవంత్ అండ్ కో దృష్టి పెట్టిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గు లేకుండా వ్యవహరిస్తుందని, ఇది ప్రజా పాలన కాదని ట్వీట్ చేశారు. కష్టాలను అధిగమించి మనకు స్ఫూర్తినిచ్చిన అద్భుతమైన క్రీడాకారులను మనం గౌరవించుకోవాలని కెటిఆర్ పిలుపునిచ్చారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ధ్యాన్ చంద్ జయంతిని గుర్తు చేసుకుంటూ కెటిఆర్ ట్వీట్ చేశారు. ఆటలు మనకు సహకారం, పోరాట స్ఫూర్తిని నేర్పిస్తాయని అన్నారు.

## ఉత్తరాఖండ్‌లో మరోమారు క్లౌడ్ బరస్ట్

(మొదటి తరువాయి)

వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడటంతో 180కి పైగా రోడ్లు మూసుకుపోయాయి. కేదార్‌నాథ్ లోయలోని లారా గ్రామాన్ని పట్టణంతో కలిపే వంతెన కొట్టుకుపోవడంతో ఆ గ్రామానికి పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి. భారీ వర్షాల దృష్ట్యా, రుద్రప్రయాగ్, బాగేశ్వర్, చమోలి, హరిద్వార్ మొదలైన జిల్లాలోని విద్యాలయాలను మూసివేశారు. ఉత్తరాఖండ్‌లో భారీ వరదలు సృష్టిస్తున్న కల్లోలంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి స్పందిస్తూ తీవ్ర విచారం వ్యక్తంచేశారు. రుద్రప్రయాగ్‌లోని బాసుకేదర్ తహసీల్, చమోలి జిల్లాలోని దేవల్ ప్రాంతంలో మేఘ విస్ఫోటం కారణంగా అనేక కుటు-ంబాలు వరదల్లో చిక్కుకుపోయాయన్నారు. నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో సహాయక చర్యలకు ఆటంకాలు ఎదురవుతున్నాయన్నారు. వరద ప్రవాహం ప్రమాదస్థాయికి చేరువలో ఉండటంతో పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి అధికారులు తగిన చర్యలు తీసుకుంటు-న్నారని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు వరద ప్రవాహాన్ని అంచనా వేస్తూ లోతట్టు-ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారని తెలిపారు. వరద ప్రవాహ ధాటికి ప్రజలు, అడవుల్లోని మూగజీవాలు సైతం భారీస్థాయిలో మృతిచెందుతున్నట్లు- అటవీ అధికారులు పేర్కొన్నారు. వరదల్లో గల్లంతైన వారి గురించి కచ్చితమైన సమాచారం లేకపోయినా చాలామంది ఆచూకీ తెలియడం లేదని అధికారులు తెలిపారు. ఆకస్మిక వరదలతో తప్పించుకొనే మార్గం లేకపోయిందని వివరించారు. ఇటీ-వల ఉత్తరాఖండ్‌లోని రాంనగర్ పెద్ద కాలువలో వరద నీటి ధాటికి చిరుత పులి కొట్టు-కుపోతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. గ్రామాలలోని జంతువులు, పశువులు సైతం భారీ సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నాయి.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# ప్రమాదాల నివారణకు కాటమయ్య రక్ష కిట్లు

**– పేదల పక్షపాతిగా రాష్ట్రంలో ప్రజాపాలన**
**– కూసుమంచి క్యాంపు కార్యాలయంలో కాటమయ్య కిట్ల పంపిణీలో మంత్రి పొంగులేటి.**



**పాలేరు ఆర్సీ,29 ఆగస్టు (తరంగాలు).**
కూసుమంచి : ప్రమాదాల నివారణ కోసం కాటమయ్య రక్షక కిట్లను గీత కార్మికులు తప్పనిసరిగా వినియోగించాలని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.కూసుమంచి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి 80 మంది లబ్ధిదారులకు కాటమయ్య కిట్లను పంపిణీ చేశారు.


ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... కల్లుగీత కార్మికులకు పూర్తి స్థాయిలో కాటమయ్య రక్షక కిట్లను అందించే దిశగా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా కుల వృత్తులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం నీటి వనరుల్లో చేప పిల్లల విడుదల, కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్షక కిట్ల పంపిణీ కార్యక్రమాలు చేపట్టామని అన్నారు.

ఈత చెట్లు ఎక్కే సమయంలో కార్మికులకు ఎటువంటి ప్రమాదం జరగకుండా సాంకేతికంగా, శాస్త్రీయంగా కాటమయ్య రక్షక కిట్లను తయారుచేయడం జరిగిందని అన్నారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు ప్రయాణం వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు భరోసా కల్పించామని అన్నారు. రైతులకు మద్దతుగా 21 వేల కోట్లతో 2 లక్షల వరకు పంట రుణమాఫీ, 9 రోజులలో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు జమ, క్వింటా సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ వంటి కార్యక్రమాలను అమలు చేశామని అన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ ద్వారా పేదలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిన రేషన్ కార్డు సమస్యలను ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పరిష్కరించి 7 లక్షల కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశామని అన్నారు. పేదలకు అండగా ఉండే మన ప్రభుత్వం మొదటి విడత నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని . రాబోయే రోజులలో ప్రతి ఒక్క అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ళను ప్రజా ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. గీత కార్మికుల సమస్యల తొలగించేందుకు ప్రభుత్వం భవిష్యత్తులో అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వేణుగోపాల్ రెడ్డి, కూసుమంచి మండల తహసీల్దార్ రవి కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం







**– అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు**
**– తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**పాలేరు ఆర్సీ, 29అగస్టు (తరంగాలు).**
కూసుమంచి : పేదల సంక్షేమం ధ్యేయంగా ప్రభుత్వ పాలన సాగుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండలంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు, గ్రామ పంచాయతీ భవనం ప్రారంభించి, పిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు షూస్, రెండు జతల సాక్స్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... గతంలో ఉన్న బీటీ రోడ్డు గత సంవత్సరం వచ్చిన వరదలో కొట్టుకొని పోయిందని, కోటి 22 లక్షలతో పాలేరు పిడబ్ల్యుడి రోడ్డు నుంచి హట్యాతండా వరకు బీటీ రోడ్డు మరమ్మతుల పునరుద్ధరణకు శంకుస్థాపన చేసుకున్నామని ,గతంలో వరదలకు దెబ్బతిన్న కాలువలు, రోడ్ల మరమ్మత్తు పనులు, అంతర్గత సీసీ రోడ్డు, పశు వైద్యశాల, త్రాగునీటి సరఫరా పనులు, లింక్ కెనాల్ నిర్మాణం వంటి అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని , టెండర్ ప్రక్రియ త్వరగా ముగించి అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు చర్యలు చేపడతామని అన్నారు.మల్లాయిగూడెం నుంచి భగత్ వీడు వరకు రూ. 3 కోట్ల 30 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, గతంలో రూ. 45 లక్షలతో అంతర్గత సిసి రోడ్లు నిర్మించామని, త్రాగునీటి సమస్యలు పరిష్కరించామని ,లింగారంతండాలో రూ. 20 లక్షల రూపాయలతో చేపట్టిన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభించామని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసిన తర్వాత లింగారాం తండా, గన్యా తండా వేరు వేరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గ్రామ పంచాయతీ భవనానికి ప్రహరీ గోడ, అంగన్వాడీ భవనం త్వరలో మంజూరు చేస్తామని ,జీళ్ల చెరువు గ్రామంలో రూ. 2 కోట్ల 25 లక్షలతో నిర్మించనున్న ఆర్ అండ్ బి రోడ్డు నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ వరకు ఉన్న ఘాట్ రోడ్డు, రూ. 20 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. జీళ్ళ చెరువు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం డబుల్ లైన్ రోడ్డు, సైడ్ డ్రైయిన్లతో అద్భుతంగా తీర్చిదిద్దే దిశగా డిజైన్ చేశామని, ఈ రోడ్డు త్వరగా పూర్తి చేసి ఆలయానికి వచ్చే భక్తులకు ఉపయోగంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని ,ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిన తర్వాత ప్రజల దీవెనలతో పేదల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500రూపాయల గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, 7 లక్షల రేషన్ కార్డులు జారీ, రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ నిధుల జమ, 9 రోజులలో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు అందించామని, క్వింటా సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని అన్నారు.పేదల సొంతింటి నిర్మాణాన్ని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ప్రజా ప్రభుత్వం మొదటి సంవత్సరంలోనే 4.5 లక్షలు ఇండ్లు మంజూరు చేశామని, ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో 3500 పేదలకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని, 4 విడతల్లో లబ్దిదారులకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి 5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తు న్నామని, ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల డబ్బులు విడుదల చేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజులలో అర్హులైన పేదలందరికీ తప్పనిసరిగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ,సంక్షేమ హాస్టల్స్ లో చదివే పిల్లలకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మొటిక్ చార్జెస్ పెంచడం జరిగిందని అన్నారు.అనంతరం కూసుమంచి మండలం జీళ్లచెరువు ఎం.పి.పి.ఎస్. పాఠశాలలో 1వ తరగతి నుండి 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో షూస్, రెండు జతల సాక్స్ లను మంత్రి పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, డిప్యూటీ సిఈఓ నాగపద్మజ, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, కూసుమంచి ఎంఈఓ బీ వీ రామాచారి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆస్తులను ద్వసం చేసిన వారిపై కేసులు నమోదు చేయాలి

**–మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి**





**గణపురం,ఆగస్టు 29తరంగాలు:**
గణపురం మండల కేంద్రంలో గత 20 ఏండ్ల నుండి నిర్వహిస్తున్న వారాంతపు సంత ప్రాంతంలో "మా ఊరి సంత" పేరుతో నిర్మించిన కూరగాయల రేకుల షెడ్లు, మూత్రశాలలను గురువారం జేసీబీ సాయంతో కూల్చివేసే క్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు అడ్డుపడిన విషయం విధితమే.ఈ రోజు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గణపురం మండల కేంద్రానికి చేరుకొని కూల్చివేతలు చేపట్టిన ప్రదేశాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగడి నిర్వహించుకునే ప్రాంతంలో ప్రజల సౌకర్యార్థం మరుగుదొడ్లు, అలాగే వారాంతపు సంతలో కూరగాయలు అమ్ముకునే వారికి సౌకర్యవంతంగా ఉండేలా షెడ్లు గత ప్రభుత్వ హయాంలో నిర్మిస్తే, ఈ ప్రభుత్వంలో ప్రజలకు సంబంధించిన ఆస్తిని ఎటువంటి ముందస్తు నోటీసులు,పర్మిషన్ లేకుండా కూల్చివేతలు చేపట్టడం సరైన పద్ధతి కాదని,ప్రజల ఆస్తిని కూల్చివేసిన వారి పై కేసులు నమోదు చేయాలని ఈ సందర్భంగా పోలీస్ అధికారులను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోల్సాని లక్ష్మీ నరసింహారావు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి,మాజీ సర్పంచ్ పెంచాల రవీందర్, ఐలోని రామచంద్ర రెడ్డి, నాయకులు రవీందర్ రెడ్డి,గంజి జెన్నయ్య, కసిరెడ్డి వెంకటరమణారెడ్డి, మామిండ్ల సాంబయ్య, రాజిరెడ్డి, మల్లారెడ్డి, చింటు, కొమురయ్య, శ్రీనివాస్, యాకయ్య, రఘు, తదితరులు ఉన్నారు

# గణపురం వినాయక మండలి ఆధ్వర్యంలో అన్నదానం



**గణపురం ఆగస్టు 29 తరంగాలు**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలోని మెయిన్ రోడ్ పెట్రోల్ బంకు సమీపంలో శ్రీ గణపురం వినాయక మండలి ఆధ్వర్యంలో గణపతి నవరాత్రులు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గణపురం వినాయక మండలి కమిటీ సభ్యులైన గడ్డం మహేందర్, బుక్క శ్రీనివాస్, సామ్రాట్ శ్రీను, దుర్గం రవి, బొద్దుల శ్రీనివాస్, పల్నాటి రూపేష్, ఎర్రబెల్లి జనార్ధన్ రావు, దేసు నవీన్, వడ్ల యాదగిరి, మచ్చిక శంకరయ్య,తోట. నవీన్ కుమార్ మార్క కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

**మొసర్లకుంట గండిని పరిశీలించిన నాయకులు**



**గణపురం ఆగస్టు 29 తరంగాలు:**
సింగరేణి అధికారుల నిర్లక్ష్యం వల్లే ఓసి త్రీ ద్వారా ముసర్లకుంటకు భారీగా వరద నీరు చేరి గండి పడిందని దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని టిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి అన్నారు. బుధవారం కురిసిన భారీ వర్షాల కారణంగా మండలంలోని నగరంపల్లి మొసర్లకుంటకు గండిపడి పంట పొలాలు వరదలకు దెబ్బతిన్న ప్రాంతాన్ని శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుంట కింద 20 ఎకరాల భూమి నీట మునిగి ఇసుక మేటలు వేశాయని దీంతో తీవ్రంగా నష్టపోయారని సింగరేణి సంస్థ కూడా బాధ్యత వహించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం వెంటనే వ్యవసాయ అధికారులతో సర్వే చేయించి నష్టపరిహారం ఇప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు ఈడ బోయిన సంతోష్, సీనియర్ నాయకులు ఈడబోయిన గట్టయ్య, జాలి గపు రవి, కోదాడ ధనంజయ, దెబ్బేట,, రమేష్, రైతులు శ్రీనివాస్ ఎల్లయ్య, రమేష్ ,పౌనూర్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ రోడ్డుపై గుంతలు పూడ్చిన నాయకులు



**గణపురం ఆగస్టు 29, తరంగాలు:**
బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు ఊర నవీన్ రావు ఆధ్వర్యంలో శుక్రవారం నగరంపల్లి, అప్పయ్య పల్లి గ్రామాల మధ్య గుంతలు పడిన రోడ్డును పూడ్చారు
బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు కు ఒసి-3బాధిత గ్రామాలు నగరంపల్లి గ్రామం లోని ముసర్ల కుంట గండి పడి నగరంపల్లి అప్పయ్యపల్లి గ్రామాల మధ్య రాకపోకలకు ఇబ్బంది కలిగి సీతారాంపూర్, బంగ్లాపల్లి, అప్పయ్య పల్లి నుండీ మండల కేంద్రం లోని పాఠశాలల కు వెళ్లే విద్యార్థులు వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకొని బీజేపీ కార్యకర్తలు స్వచ్ఛ భారత్ కార్యక్రమం లో భాగంగా రోడ్డు పై ఏర్పడ్డ గుంతలను పుడ్చారు అనంతరం నవీన్ రావు మాట్లాడుతు సింగరేణి యాజమాన్యం యుద్ధ ప్రాతిపదికన రోడ్డు మరమ్మత్తు చర్యలు చేపట్టి ఆయా గ్రామాల మధ్య రాకపోకలు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమం లో బూత్ అధ్యక్షులు భూక్యా హరిలాల్, ఇనుగాలా మొగిలి నాయకులుమామిడిపల్లి మల్లన్న, మైదాం శంకర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

# మృతురాలి కుటుంబానికి బి ఆర్ ఎస్ నాయకుల సహాయం



**నర్సంపేట ఆగస్టు 29 తరంగాలు :**
నర్సంపేట మండలంలోని గురిజాల గ్రామానికి చెందిన ఆముదాల మరియ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా గురువారం రాత్రి వారి కుటుంబానికి గురిజాల బీ ఆర్ ఎస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యాన్ని అందించారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మరియ మృతి పట్ల తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు చిన్న పెల్లి నర్సింగం, మాజీ ఎంపీటీసీ బండారు శ్రీలత రమేష్, క్లస్టర్ ఇంచార్జి మోటూరి రవి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పత్రి కుమారస్వామి, మండల యూత్ ప్రధాన కార్యదర్శి సంగెమ్ శ్రీకాంత్, గౌడ సంఘం సహాయ కార్యదర్శి గొడిశాల అశోక్, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు దూడల ప్రకాష్, చిన్న పెల్లి ఎల్లయ్య, ఆరేపల్లి రాజు, యశోద నర్సింగ్గం, మాజీ వార్డు సభ్యులు పత్రి రజిని అశోక్, గర్నెపల్లి వెంకటేశ్వర్లు, చిన్న పెల్లి సుధాకర్ తో పాటు తదితరులు ఉన్నారు.

# కల్లూరు కు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాక

**వికలాంగుల,వితంతువుల,వృదుల,ఒంటరిమహిళలు,గీతా,చేనేత,ద సన్నహాక సభను విజయవంతం చేయండి**



**ఖమ్మం జిల్లా బ్యూరో/ఆగస్టు29(తరంగాలు) ఖమ్మం:**
వికలాంగులు, వితంతువులు, వృద్ధులు, ఒంటరి మహిళలు,గీత,చేనేత కార్మికులు,వివిధ పెన్షన్ దారుల సమాజం ఎత్తున సన్నహాక సదస్సు పెన్షన్ పెంపుకై కదిలి రావాలి.తెలంగాణ రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకోవడానికి ఇచ్చిన మాట నిలబెట్టుకొని రేవంత్ రెడ్డి ప్రభుత్వం 20 నెలలు గడుస్తున్న చేయూత పింఛన్దారుల సమాజాన్ని మోసం చేస్తుంది.రేవంత్ సర్కారుపై ఉరితాడు బిగిద్దాం.యుద్ధభేరి మోగిద్దాం.గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున కదలి రావాలని కోరారు.సత్తుపల్లి నియోజకవర్గ చేయూత పెన్షన్ దారుల సమాజానికి పిలుపునిచ్చారు.ఈరోజు తల్లాడ మండల కేంద్రంలో జరిగిన ప్రెస్ మీడియాతో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ మాట్లాడారు.ఎమ్మార్పీఎస్ తల్లాడ మండల అధ్యక్షులు ఎక్కిరాల నాగేశ్వరావు,వి హెచ్ పి ఎస్ సత్తుపల్లి నియోజవర్గం ఇంచార్జ్ కారుమంచి వెంకన్న,విహెచ్ పిఎస్ తల్లాడ మండలం ఇంచార్జ్ వెంకటేశ్వర్లు,ఎమ్మార్పీఎస్ మండలఇన్చార్జి కోట బలరాం మాదిగ,ఈ కార్యక్రమంలో అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# గణపతి రూపంలో గణపేశ్వరుడు

**పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ**



**గణపురం,ఆగస్టు 29 తరంగాలు:**
: కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో వినాయక చతుర్థి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గణపేశ్వరుడిని గణపతి రూపంలో ప్రత్యేకంగా అలంకరించారు. ప్రతి ఏడు వినాయక చతుర్థి నవరాత్రుల్లో స్వామివారిని గణపతి రూపంలో అలంకరించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగా స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి వివిధ రకాల పూలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# ప్యాక్స్ కేంద్రాల ద్వారా రైతులకు యూరియా సరఫరాకు చర్యలు

- **యూరియా పంపిణీలో చిన్న అవకతవకలు జరిగినా స్పాట్ లో సస్పెండ్**
- **కూసుమంచి క్యాంపు కార్యాలయంలో యూరియా సరఫరాపై సమీక్షించిన మంత్రి పొంగులేటి.**

**పాలేరు ఆర్సీ 29 ఆగస్టు ( తరంగాలు).**
కూసుమంచి : పాలేరు నియోజకవర్గం పరిధిలో ఇక నుంచి ప్యాక్స్ కేంద్రాల ద్వారా మాత్రమే రైతులకు యూరియా సరఫరా జరగాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి యూరియా సరఫరాపై శుక్రవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... ఏప్రిల్ నెల నుంచి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన స్థాయిలో యూరియా సరఫరా చేయని కారణంగా కొంత యూరియా కొరత మన రాష్ట్రంలో ఉందని అన్నారు. రామగుండం ఆర్.ఎఫ్.సి.ఎల్. ఉత్పత్తి సాంకేతిక సమస్యల వల్ల నిలిచిపోయిందని అన్నారు. ఖమ్మం



జిల్లాకు రాబోయే 7 రోజులలో 1600 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ వస్తుందని అన్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలో ప్యాక్స్ సోసైటిల ద్వారా మాత్రమే రైతులకు యూరియా అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. యూరియా అక్రమ రవాణాను అరికట్టాలని అన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా క్రమ పద్ధతిలో రైతులకు యూరియా పంపిణీ చేసేందుకు కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. యూరియా పంపిణీలో ఎటువంటి తప్పులు జరగరాదని అన్నారు. గత సంవత్సరం కంటే ఎక్కువ యూరియా అమ్మినట్లు రిపోర్టు ఉన్నప్పటికీ క్షేత్ర స్థాయిలో సమస్య ఉండటం ఆశ్చర్యకరంగా ఉందని అన్నారు. వ్యవసాయ సహకార సంఘాల ద్వారా యూరియా అమ్మకం యూనిట్లను పెంచాలని, సహకార శాఖ, వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ సిబ్బందిని డిప్యూటేషన్ లో తీసుకోవాలని, పోలీస్ అధికారుల సహకారం తీసుకోవాలని, రైతులకు నేరుగా యూరియా అందించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో ఇక నుంచి ప్రైవేటు రంగానికి యూరియా బ్యాగ్ ఇచ్చే ఆస్కారం లేదని, వ్యవసాయ సహకార సంఘాల నుంచి అదనపు సబ్ సెంటర్లు ఏర్పాటు చేసి యూరియా పంపిణీ చేయాలని, సెప్టెంబర్ సీజన్ ముగిసే వరకు యూరియా అమ్మకాలకు అనుమతిస్తూ టెంపరరీ లైసెన్సులు జారీ చేయాలని అన్నారు. యూరియా పంపిణీలో ఎవరైనా చిన్న అవకతవకలకు పాల్పడిన స్పాట్ లో సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ కు మంత్రి స్పష్టం చేశారు. ప్రతి సబ్ సెంటర్ వద్ద పోలీస్ బందోబస్తు నియమించాలని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమకేసులు కాదు అభివృద్ధిపై దృష్టి పెట్టండి

**నాడు బిఆర్ఎస్ హయాంలో అభివృద్ధి ప్రథమస్థానంలో ఉంది**
**నేటి ప్రభుత్వ 64వ స్థానంలో పడేసింది కాంగ్రెస్ పార్టీ**
**పోరాడి తెలంగాణ సాధించుకున్న బిఆర్ఎస్ కార్యకర్తలు కేసులకు భయపడరు**
**బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు**



ఖమ్మం జిల్లా బ్యూరో/ఆగస్టు 29(తరంగాలు) ఖమ్మం: బిఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమకేసులు పెట్టడం కాదు అభివృద్ధికి ఆమడ దూరంలోకి పడిపోయి నగర ప్రజలు అవస్థలు పడుతున్నారని ఖమ్మం కార్పొరేషన్ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, జిల్లా నాయకులు ఆర్జెసి కృష్ణ,మక్బూల్ అన్నారు.బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం తెలంగాణ భవనంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ...గత మూడు రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో 48 వ డివిజన్ లోకి నీళ్ళు వస్తే జేసీబీ లతో కార్పొరేటర్ పనులు చేపిస్తే కాంగ్రెస్ నాయకులు వాళ్ళు చేసినట్లు ఫోటోలు దిగుతున్నారని విమర్శించారు. అంతేకాకుండా మేయర్,కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సమావేశం ఏర్పాటుచేసి మా కార్పొరేటర్ మీద అబద్ధపు ప్రచారాలు చేయడం సిగ్గుచేటన్నారు.గత సంవత్సరం వచ్చిన వరదల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసి సహాయ సహకారాలు అందించారని గుర్తుచేశారు.అభివృద్ధికిఒకటి కాదు 10 జేసీబీ లు పంపించి పని చేయండన్నారు. మీరు భయపడితే భయపడటానికి మేము మామూలు కార్యకర్తలం కాదు బీఆర్ఎస్ కార్యకర్తలం నిత్యం పోరాటాలు చేసే పార్టీ కార్యకర్తలం అన్నారు.నగర జనాభా డెంగ్యూతో ఆసుపత్రి పాలు అవుతుంటే అర్థమవుతుంది కాంగ్రెస్ చేసే అభివృద్ధి ఎలా ఉందో అని ఎద్దేవ చేశారు.బీఆర్ఎస్ పార్టీ సమయంలో ప్రథమ స్థానంలో ఉన్న ఖమ్మం కార్పొరేషన్ ను 64 వ స్థానంలో పడేసింది కాంగ్రెస్ పార్టీ అని దుయ్యబట్టారు. మాజీ మంత్రి హరీష్ రావు కాలుపైన దాడి జరిగితే ఇంతవరకు కేసు నమోదు చేయలేని స్థితిలో పోలీసు వ్యవస్థ ఉందని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇళ్లు 50 వేలు,లక్షకు అమ్ముకుంటున్నారని,ఇందిరమ్మ ఇళ్ల పేరుతో దొంగ పట్టాలు తయారు చేస్తున్నారని ఆరోపించారు.ఈ సందర్భంగా తోట రామారావు మాట్లాడుతూ... అభివృద్ధి చేస్తుంటే అక్రమ కేసులు పెట్టడం సరికాదు.బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు.వర్షపు నీళ్లతో మహిళలు ఇబ్బంది పడుతున్నారని జేసీబీతో పని చేపిస్తుంటే కొంతమంది,వాళ్ళెవరో కూడా నాకు తెలియదు అల్లే సాయికిరణ్ అనే వ్యక్తి వచ్చి మాతో వాగ్వాదానికి దిగారన్నారు. వారిద్దరిని ఆపేందుకు నేను వెళ్తే నన్ను పట్టుకొని తోట రామారావు ఖబడ్దార్ అని,అదేవిదంగా నన్ను రౌడీ షీటర్ అంటున్నారు,దానికి ముందున్న గతం గురించి తెలుసుకోండన్నారు.భగత్ సింగ్ వారసులు అంటున్నారు,మీరు కాదయ్య మేము,మా కుటుంబం భగత్ సింగ్ వారసులం అని అన్నారు.మీరు మమ్మల్ని ఏదైనా చేస్తా అంటే ఆ లోపే పని ముగిస్తాం అన్నారు.ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే సమయంలో,ముగ్గు పోసే సమయంలో కానీ స్థానిక కార్పొరేటర్ గా ప్రోటోకాల్ ప్రకారం ఎందుకు పిలవలేదని నిలదీశారు. అభివృద్ధి చేస్తున్న మా పైన అక్రమ కేసులు పెట్టడం కాదు,మమ్మల్ని ఇబ్బంది కి గురి చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు,కార్పొరేటర్లు పసుమర్తి రామ్మోహన్,మాటేటి నాగేశ్వరరావు,తోట వీరభద్రం,రుద్రగాని ఉపేందర్,పొన్నం వెంకటేశ్వర్లు, ఎర్ర అప్పారావు,పాలడుగు పాపారావు,వంగల వెంకట్,చేతి కృష్ణ,మాటేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తుది ఓటరు జాబితా, ముసాయిదా పోలింగ్ కేంద్రాల రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలి.

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

**మహబూబాబాద్,ప్రతినిధి,ఆగస్టు. 29, తరంగాలు:**
మండల కేంద్రాలు, గ్రామ పంచాయతీ లు, వార్డుల వారీగా విడుదల చేసిన ముసాయిదా ఓటరు జాబితా పై అభ్యంతరాలను ఈ నెల 30 వరకు స్వీకరించడం జరుగుతుందని, అభ్యంతరాల పరిష్కారం అనంతరం వచ్చే నెల 2 న వార్డు, గ్రామ పంచాయతీల వారీగా ఫోటోతో కూడిన తుది ఓటరు జాబితాను వెల్లడిస్తామని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో,రెవెన్యూ అదనపు కలెక్టర్ కే.అనిల్ కుమార్, హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం జిల్లాలోని అన్ని పంచాయతీ కార్యాలయాల్లో వార్డుల వారీగా ముసాయిదా ఓటర్ల జాబితాను అనుసరించి ఓటర్లు, పోలింగ్ కేంద్రాల వివరాలను ఈ నెల 28 న ప్రదర్శించడం



జరిగిందన్నారు. ముసాయిదా జాబితా, పోలింగ్ కేంద్రాల విషయంలో ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా ఈ నెల 30 వరకు స్వీకరించడం జరుగుతుందని, 31న డీ పీ వో ఆధ్వర్యంలో అభ్యంతరాల పరిష్కారం జరుగుతుందని, అనంతరం సెప్టెంబర్ 2 న తుది ఓటరు జాబితాను విడుదల చేస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ నెల 30న( శనివారం ) మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఆ సమావేశంలో పోలింగ్ కేంద్రాలు, ఓటరు జాబితా పై అభ్యంతరాలు తెలపవచ్చని కలెక్టర్ తెలిపారు. వచ్చిన అభ్యంతరాలను ఈ నెల 31 న పరిష్కరించి తుది ఓటరు జాబితా విడుదల చేస్తామని ఇందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో డిపిఓ హరిప్రసాద్, డిఎల్పిఓలు గంగాభవాని, పుల్లారావు, బిజెపి కే శ్యామ్ సుందర్ శర్మ,, నగర అధ్యక్షుడు పోషల్ వినోద్, కాంగ్రెస్ సురేష్ నాయుడు, బిఆర్ఎస్ మారినేని వెంకన్న, నగర అధ్యక్షుడు సాగర్, టిడిపి కే రామచంద్రరావు, సిపిఐ బి.విజయ సారధి, బి.ఎస్.పి శివరాజ్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ





**మహబూబాబాద్, ప్రతినిధి, ఆగస్టు.30, తరంగాలు:** శుక్రవారం మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన కళ్యాణ లక్ష్మి, షాధీ ముబారక్, సీఎం సహాయ నిధి( సీఎం ఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే భూక్య మురళీ నాయక్ హాజరై వివిధ మండలలా సీఎం రిలీఫ్ ఫొండ్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ నేపథ్యంలో కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సబ్ స్టేషన్ తండ ( ఎస్టీ కాలనీ)కి చెందిన గుగులోతు సునీత రూ. 1.20 లక్షలు, భూక్య జ్యోతి రూ. 26 వేలు, వంకుడోత్ మమత రూ.63 వేలు చెక్కులను ఎమ్మెల్యే భూక్య



మురళీ నాయక్, మహబూబాబాద్ అసెంబ్లీ, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాధవత్ పవన్ కళ్యాణ్ నాయక్ అందజేశారు. చెక్కులు అందుకున్న వారు మాట్లాడుతూ.. వైద్య సహాయం కోసం సీఎం రేవంత్ రెడ్డి అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే భూక్య మురళీ నాయక్, మహబూబాబాద్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాధవత్ పవన్ కళ్యాణ్ నాయక్ లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి, టిపిసిసి సభ్యుడు గుగులోత్ దశ్రు నాయక్, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్ రావు, ట్రాన్స్పోర్ట్ అథారిటీ మహబూబాబాద్ జిల్లా నెంబర్ రావుల మురళీ, కేసముద్రం మండల సీనియర్ నాయకుడు బండారి వెంకన్న, కేసముద్రం మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 31న ముదిరాజ్ మహాసభ విస్తృత స్థాయి సమావేశం

**రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్**
**హాజరుకానున్న బండ ప్రకాష్ ముదిరాజ్ రాక**

**కేసముద్రం,మహబూబాబాద్, ప్రతినిధి, ఆగస్టు. 29, తరంగాలు:** తెలంగాణ ముదిరాజ్ మహాసభ మహబూబాబాద్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం ఈనెల 31 ఆదివారం ఉదయం 10.30 గంటలకు బాలాజీ గార్డెన్ లో నిర్వహించడం జరుగుతుందనీ ముదిరాజ్ మహాసభల రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్ తెలిపారు. ఈ సందర్భంగా పత్రికా ప్రకటన విడుదల చేసిన అనంతరం దుర్గేష్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో నిర్వహించే విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు,డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశం ముదిరాజు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్టల వెంకట్రాం నర్సయ్య ముదిరాజ్ హాజరవుతారని రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్ ముదిరాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.మహబూబాబాద్ జిల్లాలో ముదిరాజులు ఎదుర్కొంటున్న సమస్యలతోపాటు,ముదిరాజుల రాజకీయ భవిష్యత్ దిశా నిర్దేశం,రానున్న ఎన్నికల్లో



ముదిరాజుల పక్షాన నిలబడి ముదిరాజులను గెలిపించడం కొరకు,మహబూబాబాద్ జిల్లాలో ముదిరాజులు,ఆర్థికంగా,రాజకీయంగా అభివృద్ధికి,భవిష్యత్తు ప్రణాళిక రూపకల్పన చేయుట కొరకు సమావేశంలో చర్చించనున్నారన్నారు.ఈ సమావేశానికి మహబూబాబాద్ జిల్లాలోని జిల్లా ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు ,ఇన్చార్జీలు మరియు జిల్లా కార్యవర్గం, నియోజకవర్గాల ఇన్చార్జిలు, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, గ్రామ సొసైటీ అధ్యక్షులు ,కార్యవర్గం,కుల పెద్ద మనుషులు మరియు సొసైటీ సభ్యులు ,జిల్లా యువజన సంఘాల బాధ్యులు,మహిళా సంఘాల బాధ్యులు ప్రతి ఒక్క ముదిరాజు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

**ఎజెండా సమావేశ ముఖ్య ఉద్దేశం**

1) గ్రామస్థాయిలో రాజకీయ అవగాహన ,ముదిరాజ్ లు నాయకత్వం వహించే విధంగా చూడడం.

2) ముదిరాజ్ మత్స్యకారులకు 50 సంవత్సరాలకే పెన్షన్ వచ్చే విధంగా పోరాటం చేయడం .

3) గత సంవత్సరం లో అకాల వర్షంతో కొట్టుకుపోయిన చెరువులు, కుంటలు ,చేపల వలలకు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్.

4) ప్రతి ముదిరాజ్ మత్స్యకారునికి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమరుపరచాలని,

5) రానున్న రోజులలో గ్రామపంచాయతీ ఎంపీటీసీలుగా, జెడ్పిటిసి లుగా సర్పంచ్ లుగా నిలబడే వారికి రాజకీయ అవగాహన కల్పించడం ,వారికి పార్టీలకు అతీతంగా సీట్లు ఇప్పించే విధంగా ముదిరాజ్ మహాసభ చూడడం.

6) రాష్ట్ర ప్రభుత్వం సొసైటీలకు ఉచిత చేప పిల్లలకు బదులుగా ,నగదు బదిలీ కోసం కృషి,పై డిమాండ్ లు సాదించుకునేందుకు ముదిరాజులు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ సత్తా చాటాలని కోరుతూ పలు డిమాండ్లతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.

# ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు అమలు

**– తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.**

పాలేరు ఆర్సీ,29 ఆగస్టు (తరంగాలు).
ఏదులాపురం మున్సిపాలిటీ/ఖమ్మం రూరల్ :
ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ పేదలకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలంలో మంత్రి శుక్రవారం పర్యటనలో భాగంగా వెంకటగిరి ప్రాంతంలో 33/11 కె.వి. సబ్ స్టేషన్, చింతపల్లి గ్రామంలో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ... వెంకటగిరి లో రూ. 2 కోట్ల 55 లక్షల రూపాయలతో చేపట్టిన మిని స్టేడియం నిర్మాణ పనులు జరుగుతున్నాయని, త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తామని అన్నారు. తాజాగా రూ. 2 కోట్ల 50 లక్షల రూపాయలతో 33/11 కె వి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసు కున్నామని ,. ఖమ్మం రూరల్ మండలం చింతపల్లి గ్రామంలో ఒక కోటి 10 లక్షలతో నిర్మించనున్న చింతపల్లి నుండి ఖమ్మం - వరంగల్ హై వే రోడ్డు నిర్మాణానికి, ఒక కోటి 43 లక్షలతో నిర్మించనున్న చింతపల్లి నుండితిరుమలాయపాలెం - ఆరేకోడు బీటీ రోడ్డు



నిర్మాణానికి తాజాగా శంకుస్థాపన చేసుకున్నామని . గడిచిన ఇరవై నెలల కాలంలో ఇందిరమ్మ రాజ్యంలో చింతపల్లి గ్రామానికి దాదాపు రూ. 24 కోట్ల 74 లక్షల రూపాయలు అభివృద్ధి కోసం మంజూరు చేశామని అన్నారు.గ్రామంలో బీసీ, ఎస్సీ కమ్యూనిటీ హాల్స్, పెండింగ్ ఉన్న రోడ్లు, పాఠశాల అభివృద్ధి పనులకు నిధులను విడతల వారిగా మంజూరు చేసి పూర్తి చేసే బాధ్యత తనదని మంత్రి తెలిపారు. పేదలకు ఇండ్ల స్థలాలు అందించే అవకాశాన్ని పరిశీలించి అర్హులకు చేరేలా చూడాలని మంత్రి రెవెన్యూ డివిజనల్ అధికారిని ఆదేశించారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలులో వెనక్కి తగ్గడం లేదని అన్నారు. ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ 200 యూనిట్ల ఉచితవిద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా సహాయం 12 వేలకు పెంపు, సన్న బియ్యం



సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, పాత రేషన్ కార్డులలో కొత్త పేర్లు నమోదు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని ,
సన్న వడ్లు పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. గత ప్రభుత్వం పేదలకు సొంతిల్లు అందించే పథకం నిర్లక్ష్యం చేసిందని, ప్రజా ప్రభుత్వం 22 వేల 500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని అన్నారు. రాబోయే 3 సంవత్సరాలలో మూడు విడతల్లో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని ,అనంతరం 56 మందికి కల్యాణలక్ష్మి షాది ముబారక్ చెక్కులను మంత్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఖమ్మం రూరల్ మండలం తహసీల్దార్ రాం ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వేం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆట వస్తువులు పంపిణీ చేసిన సంజీవరెడ్డి




**కేసముద్రం,మహబూబాబాద్, ప్రతినిధి, ఆగస్టు.29, తరంగాలు:** కేసముద్రం మండలం కల్వల మోడల్ స్కూల్ కు వేం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వ్యవసాయ కమిటీ చైర్మన్ గంటా సంజీవరెడ్డి పాఠశాల విద్యార్థులకు ఆట వస్తువులు పంపిణీ చేయడం జరిగింది.రెండు వాలీబాల్,ఆర్ షటిల్ బ్యాట్స్,ఎన్న మీది టెన్నికాయిడ్స్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ చదువుతోపాటు ఆటలు ఉల్లాసానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది కాబట్టి ప్రతి విద్యార్థి ఆటల సమయంలో ఆట ఆడాల్సిందే అనే విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షులు దస్రు నాయక్,కల్వల గ్రామ అధ్యక్షులు గండి శ్రీనివాస్,రావుల మురళి, ప్రిన్సిపాల్ పరిమి నవీన్,వీరబాబు,సోమయ్య,వేద ప్రకాష్ ,చంద్రశేఖర్, చంద్రమోహన్,శ్వేత,ప్రవళిక,అరుణ భాయ్,ఫిజికల్ డైరెక్టర్ లలిత పాల్గొన్నారు.


# ఖిలా వరంగల్ తహసిల్దార్ పై ఆదాయానికి మించిన ఆస్తి కేసు



**ఖిలా వరంగల్, ఆగస్టు 29(తరంగాలు):** వరంగల్ జిల్లా,ఖిలా వరంగల్ తహసిల్దార్ బండి నాగేశ్వరరావు ఇంటిపై ఏసీబీ అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించారు. హనుమకొండ జిల్లాలోని ప్రశాంతి నగర్లోని ఆయన ఇంటిపై వరంగల్ ఏసిబి అధికారులు ఉదయం నుంచి సోదాలు నిర్వహించారు. తహసిల్దార్ బండి నాగేశ్వరరావు సొంత జిల్లా ఖమ్మంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు.ఏసీబి ఆదాయానికి మించిన కేసు నమోదు చేసింది. హనుమకొండ,ఖమ్మంలో సోదాలు చేసిన ఏసీబీ అధికారులు రూ.1.15 కోట్ల ఇల్లు,రూ.1.43 కోట్ల 17.10 ఎకరాల వ్యవసాయ భూమి ,రూ.24 లక్షల బంగారు ఆభరణాలు,రూ. లక్ష విలువైన వెండి,రూ.35 లక్షల 2 ఫోర్ వీలర్స్, రూ.3 లక్షల విలువైన రిస్ట్ వాచేస్ సహా మొత్తం రూ. 5 కోట్లకు పైగానే ఆస్తులున్నట్లు అధికారులు గుర్తించారు.

# చేపల వేటకు వెళ్లిన వ్యక్తి మృతి

**– జూపెడ గ్రామంలో విషాదం ..**





**పాలేరు ఆర్సీ,29 ఆగస్టు ( తరంగాలు )** తిరుమలాయపాలెం మండల పరిధిలోని జూపెడ గ్రామంలో శుక్రవారం సాయంత్రం దారుణ ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గుండ్లపల్లి సురేష్ (46) సుమారు నాలుగు గంటల సమయంలో చెరువులో చేపల వేటకు వెళ్లాడు. వల వేసే క్రమంలో చిక్కుకుని బయటపడలేక ప్రాణాలు కోల్పోయాడు.

దారిలో వెళ్తున్న బాటసారులు చెరువు వద్ద పరిస్థితిని గమనించి అనుమానంతో వెంటనే సురేష్ కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకుని వెతికారు. అనంతరం గ్రామస్తులు కూడా శోధన చేపట్టగా చివరికి సురేష్ మృతదేహాన్ని చెరువులో కనుగొన్నారు. ఈ ఘటనతో గ్రామమంతా ఒక్కసారిగా విషాదంలో మునిగిపోయింది.

మృతదేహం బయటపడటంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడైన సురేష్ ఆకస్మిక మరణంతో ఆయన కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది.

సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహంపై పంచనామా నిర్వహించారు. హెడ్ కానిస్టేబుల్ హరీష్ సిబ్బంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటన తెలుసుకున్న గ్రామ పెద్దలు, రాజకీయ నాయకులు, వివిధ పార్టీల పెద్దలు, అన్ని పార్టీలకు చెందిన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గ్రామంలో ఏకంగా ప్రతి ఒక్కరూ సురేష్ కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించారు. సురేష్ మృతితో జూపెడ గ్రామం అంతా దుఃఖ వాతావరణంలో మునిగిపోయింది.

# పోలీస్ అధికారులకు ప్రతిభ పురస్కారాలు

**పతకాలు సాధించిన అధికారులను అభినందించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్**




**ఖమ్మం జిల్లా బ్యూరో/ఆగస్టు29(తరంగాలు) ఖమ్మం:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం 2024 నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పోలీసు సేవా పతకాలలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో అందించిన అత్యుత్తమ సేవలకు గాను ఉత్తమ సేవ పతకం పొందిన వారిలో ఎం.అబ్దుల్ రహీమాన్ (వైరా ఎసిపి) పి.సత్యనారాయణ (ఎస్సై ఐ టి కోర్)వున్నారు.అదేవిధంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన మరో నలుగురు పోలీసు అధికారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సేవా పతకాలు దక్కాయి.సేవాపతకం పొందిన వారిలో బి.వెంకటరమణారావు (ఏఎస్సై)జె.వెంకటేశ్వర్లు (ఏఎస్సై)ఎన్.వెంకట రెడ్డి (ఏఎస్సై)మహోన్నత సేవ పతకం సాధించిన ఎస్ కె.సయ్యద్ హుస్సేన్ (హెడ్ కానిస్టేబుల్) పాల్గొన్నారు.ఈ నేపథ్యంలో శుక్రవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా అందజేసి అభినందించారు.

# ఘనంగా నేషనల్ స్పోర్ట్స్ డే



పర్వతగిరి, తరంగాలు (ఆగస్టు 29):
హాకీ దిగ్గజం ధ్యాన్ చంద్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మేరా యువ భారత్ వరంగల్ కార్యాలయం ఉప నిర్దేశకులు చింతల అన్వేష్ సూచనల మేరకు మండలంలోని ప్రభుత్వ మోడల్ జూనియర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు రన్నింగ్, ఖోఖో ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు మేరా యువ భారత్ తరపున బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి హాజరై మూడుసార్లు ఒలంపిక్ గేమ్స్ లో గెలుపు పొందిన హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ గారిని స్మరించుకుంటూ, వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తదనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థిని విద్యార్థులు ధ్యాన్ చంద్ లాంటి గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకుని, అలాంటి గొప్ప వ్యక్తి లాగా విద్యార్థులు కూడా ఆటల్లో శ్రద్ధ చూపించి భవిష్యత్తులో గొప్ప వ్యక్తులుగా ఎదిగి, సమాజానికి సేవ చేసే విధంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మేరా యువ భారత్ వాలంటీర్ రాజేందర్ నాయక్ మరియు అధ్యాపకులు సురేష్, శ్రీశైలం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# గణపతి నవరాత్రి ఉత్సవాల్లో కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు



**కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, ఆగస్టు. 29,తరంగాలు:** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురంలో శ్రీ ధాత్రి రైతు సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం గుగ్గిళ్ల అరవిందా ఆచార్యుల ఆధ్వర్యంలో కుంకుమ పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అమీనాపురంలోని మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమార్చన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో అమీనాపురం మాజీ ఎంపీటీసీ అంబటి లక్ష్మి,సామ సృజన,లింగాల స్పందన,కళ్లెం మమత,కుసుమ స్వరూప,పాయిరాల సరోజన,కొనకటి రజిత,మంద జ్యోతి,మోడెం సుహాసిని,సింగంశెట్టి విమల,పెండెం నిర్మల,లాకావత్ మంగమ్మ,బాదావత్ మౌనిక,బొబ్బ కవిత,షేకిడి పద్మ, కొనకటి అరుణ,శ్వేతా యాదవ్,కుసుమ రాధిక,సింగిరెడ్డి రమణ, కళ్లెం సౌమ్య,కోడారి హైమ,లింగాల ఉపేంద్ర,చెరుకు విజయ,వాంకుడోత్ జ్యోతి,సింగిరెడ్డి పద్మ,మడుపు జయమ్మ,మడుపు మణెమ్మ,కాడబోయిన సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

**సిపిఎం పార్టీ జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు కొమ్ము శ్రీను.**



**పాలేరు ఆర్సీ,29ఆగస్టు (తరంగాలు )** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇల్లులు పథకం అర్హత కలిగిన నిరుపేదలకి మంజూరు చేయాలని , శుక్రవారం వెదుళ్లచెరువు గ్రామంలో నిరుపేదల ఇళ్ళను పరిశీలించటం జరిగింది. అత్యంత దారుణంగా వారి పూరి గుడిసెలలో నివాస ఉంటున్నారు రేకులు వేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు. ఇంటి చుట్టూ తేరలు కట్టుకొని కనీస సౌకర్యాలు లేకుండా కూడా ఆ ఇళ్లలో నివసిస్తున్నారు. అర్హత కలిగిన వీరికి వెంటనే ప్రభుత్వం అధికారులు రాష్ట్ర మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి జోక్యంతో ఇళ్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల కేటాయించాలని ,సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు, తిరుమలాయపాలెం మండల మండల సిపిఎం కార్యదర్శి కొమ్ము శీను, విజ్ఞప్తి చేశారు. వెదుళ్లచెరువు గ్రామంలో కొద్ది మందికి ఇళ్లస్థలాలు మంజూరు అయినప్పటికీ అర్హత కలిగిన వారిని లిస్టులో ఉన్నప్పటికీ వారికి మంజూరు చేయకపోవడం విచారించదగ్గ విషయమని. అధికారులు వెంటనే స్పందించి రీ సర్వేలు చేసి అర్హత కలిగిన వాళ్ళందరికీ మంజూరు కి ఐదు లక్షల కేటాయించాలని ప్రభుత్వాన్ని అధికారులను కోరారు. గ్రామంలోని ముఖ్యమైన ప్రాంతాలలో సీసీ రోడ్లు లేకపోవడం వలన బురద రోడ్లలో ప్రజలు ఇబ్బంది గురవుతున్నారని, సిసి రోడ్లు సైడ్ డ్రైన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ పర్యటనలో సిపిఎం పార్టీ మండల నాయకులు నేరుసుల వెంకటేష్, వెదుళ్ళ చెరువు గ్రామ శాఖ కార్యదర్శి పులకానీ వెంకట నరసయ్య, పుట్టల గురవయ్య, ఎడ్ల లక్ష్మి, పులకాని రమేష్, వేగినాటి మంగతాయి, కాంపాటి శ్రీదేవి, ఉమేష్. బాలమ్మ, కుంట వెంకటేశ్వర్లు ,తదితరులు పాల్గొన్నారు

# వికలాంగుల మహా గర్జన సన్నాహక సమావేశం



**కేసముద్రం మహబూబాద్ ప్రతినిధి ఆగస్టు 29 తరంగాలు** శుక్రవారం నెక్కొండ లో జరిగిన వికలాంగుల మహా గర్జన సన్నాహక సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మందకృష్ణ మాదిగ పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి కేసముద్రం మండలం నుండి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా నాయకులు కంటిపూడి అరుణ్ కుమార్ మాదిగ, ఏంమార్పిఎస్ జిల్లా కార్యదర్శి బిర్రు యుగేందర్ మాదిగ, కేసముద్రం మున్సిపాలిటీ టౌన్ ఎమ్మార్పీఎస్ యువ నాయకులు జల్లంపల్లి శ్రీకాంత్ మాదిగ అధ్యక్షతన వృద్ధులు వితంతువులు వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు .ఈ కార్యక్రమంలో కాట్రపల్లి విహెచ్పిఎస్ గ్రామ అధ్యక్షురాలు కుంచం కాంతమ్మ, రంగాపురం విహెచ్పిఎస్, గ్రామ అధ్యక్షులు చేగోని సుధాకర్ ,చిలుకూరి యాకయ్య, బుర్ర రాములు, డిక్య నాయక్ ,లక్ష్మమ్మ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# చిల్లంచర్ల రామారావును పరమార్శించిన డా.అనిల్ గుప్తా-సమ్మిగౌడ్ చిలువేరు





**కేసముద్రం,మహబూబాబాద్, ప్రతినిధి, ఆగస్టు. 29,తరంగాలు:** కేసముద్రం మున్సిపాలిటీకి చెందిన వ్యాపారవేత్త చిల్లం చర్ల రామారావు సతీమణి సమత ఇటీవల అనారోగ్యంతో మరణించగా హైదరాబాద్ ఎల్బీనగర్ లోని గ్రీన్ హిల్స్ కాలనీలో వారి నివాసానికి వెళ్లి రామారావు,వారి పిల్లలు శ్వేత,శ్రావ్య లను ప్రముఖ దంత వైద్యులు అనిల్ గుప్త, కాంగ్రెస్ మండల నాయకులు చిరువేలు సమ్మయ్య గౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబం తో ఉన్నటువంటి బంధాన్ని గుర్తుచేసుకొని వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి వెంట శ్రీరాం శెట్టి రఘు,భవిరిశెట్టి శ్రీనివాస్, మాలే శ్రీనివాస్, భవిరిశెట్టి రాజేశ్వరరావు,శ్రీరంగం ఉపేందర్, మాలే కలినాథ్ తదితరులు ఉన్నారు.

# హిందువులందరూ సమానులే అందరూ ఒకే తాటిపై ఉండాలి




**కేసముద్రం,మహబూబాబాద్, ప్రతినిధి,ఆగస్టు. 29, తరంగాలు:** శుక్రవారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని విలేజ్ లో స్వాతంత్ర ఉద్యమ కాలంలో స్వాతంత్ర ఉద్యమకారులందరిని ఒక తాటిపైకి తీసుకురావడానికి బాలగంగాధర్ తిలక్ గణపతి ఉత్సవాలను ప్రారంభించారు. దానికి కొనసాగింపుగా నేడు గణపతి ఉత్సవాలనుటివి అందరిని ఒక తాటిపైకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు దీనిలో భాగంగా విలేజ్ లో యాదవ్ కాలనీకి చెందినటువంటి శ్రీ ఛత్రపతి శివాజి యువసేన యూత్ నిర్వాహకుడు.కత్తుల సాయి లిఖిత్ గడప లోపలి కులం గడప దాటితే మనమందరం హిందువులం అందరు ఒక తాటిపై రావాలని సమైక్యతను చాటి చెప్పే లాగా ఫ్లెక్సీని కట్టి గణపతి ఉత్సవాల నిర్వహించడం పైన చాలామంది భక్తులు సంతోషాన్ని వ్యక్తపరిచారు.

# నేడు అఖిలపక్ష నాయకులతో సమావేశం

**- ఎంపీడీవో రాంచందర్ రావు**



**పాలేరు ఆర్సీ,29ఆగస్టు(తరంగాలు) :** సాధారణ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమావళిని అనుసరించి, జిల్లా కలెక్టర్ ఆదేశాను సారం నేడు (శనివారం) మండలపరిషత్ కార్యాలయంలో అఖిలపక్షనాయకులతో ఉదయం 11గంటలకు సమావేశం ఏర్పాటు చేయనైనదని ఎంపీడీవో రాంచందర్ రావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీ, వార్డుల వారీగా, పోలింగ్ స్టేషన్ల వారీగా విడుదల చేసిన ముసాయిదా ఓటరు జాబితాపై తమతమ అభిప్రాయాలు తెలియపరిచేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని రాజకీయపార్టీల నాయకులు సకాలంలో హాజరై తమతమ అభిప్రాయాలు తెలియజేయాలని కోరారు.

# బిజినెస్

## వామ్మో.. బంగారం ధర ఇంత పెరిగిందా..? తులం ధర ఎంతంటే..



బంగారం ధరలు ఈరోజు రికార్డు స్థాయికి పెరిగాయి మరియు డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ రికార్డు స్థాయిలో పడిపోయిన నేపథ్యంలో, %వీజఀ%లో బంగారం ధర ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయికి చేరుకుంది. స్టాకిస్టుల నిరంతర కొనుగోళ్లు, రూపాయి పతనం కారణంగా శుక్రవారం ఢిల్లీలో బంగారం ధరలు రూ.2,100 పెరిగి 10 గ్రాములకు రూ.1,03,670కి చేరాయని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ధృవీకరించింది. గురువారం 99.9 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర రూ.1,01,570 వద్ద ముగిసింది. ఇక హైదరాబాద్‌లో తులం ధర రూ.1,03,310 ఉండగా, ముంబైలో రూ.1,03,310 ఉంది. ఆగస్టు 8న 99.9 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం, 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం వరుసగా 10 గ్రాములకు రూ.1,03,420, రూ.1,03,000 లకు చేరుకుంది. ఆ తర్వాత వాటి ధరలు 10 గ్రాములకు రూ.800 పెరిగాయి. ఆగస్టు 7న బంగారం ధరలు 10 గ్రాములకు రూ.3,600 భారీగా పెరిగాయి. రూపాయి బలహీనత, విదేశీ మార్కెట్లో సానుకూల ధోరణి కారణంగా దేశీయ మార్కెట్లో బంగారం పెరుగుదల కనిపించింది. అది కొత్త రికార్డు స్థాయికి చేరుకుంది. శుక్రవారం రూపాయి మొదటిసారిగా 88 మార్కును దాటి US డాలర్‌తో పోలిస్తే 88.19 (తాత్కాలిక) వద్ద ఆల్-టైమ్ కనిష్ట స్థాయి వద్ద ముగిసింది. భారతదేశం -US మధ్య వాణిజ్య ఒప్పందంపై పెరుగుతున్న ఆందోళనల మధ్య రూపాయి 61 పైసలు పడిపోయింది. ఈ వారంలో బంగారం ధరలు రూ.3,300 లేదా 3.29 శాతం పెరిగాయి. ఇదిలా ఉంటే వెండి ధర స్వల్పంగా తగ్గింది. ప్రస్తుతం కిలో వెండి ధర 1,19,900 వద్ద కొనసాగుతోంది. అలాగే హైదరాబాద్, చెన్నై, కేరళ రాష్ట్రాల్లో కిలో వెండి ధర కాస్త ఎక్కువగా ఉంది. ఇక్కడ రూ.1,29,900 వద్ద ఉంది.

## 64 పైసలు తగ్గి ఆల్ టైమ్ కనిష్ఠ స్థాయికి రూపాయి విలువ



భారత రూపాయి విలువ శుక్రవారం (ఆగస్టు 29న) అమెరికన్ డాలర్‌తో పోల్చితే రూ.88కి చేరుకుని ఆల్ టైమ్ కనిష్ఠ స్థాయికి చేరుకుంది. అమెరికా భారతదేశంపై విధించిన భారీ సుంకాలు ఈ పతనానికి కారణమని నిపుణులు చెబుతున్నారు. ట్రేడింగ్ సమయంలో రూపాయి విలువ 64 పైసలు తగ్గి, ఒక డాలర్‌కు రూ.88.29 స్థాయికి చేరింది. ఇది ఇప్పటివరకు అత్యంత తక్కువ స్థాయి. అయితే, మధ్యాహ్నం 2:10 గంటల సమయానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డాలర్లను విక్రయించడం ద్వారా రూపాయికి కొంత మద్దతు లభించింది. దీంతో రూపాయి విలువ రూ.88.12 వద్ద ట్రేడైంది.

**గతంలో కూడా బలహీనం**

ఈ ఏడాది ఫిబ్రవరిలో రూపాయి ఒక డాలర్‌కు రూ.87.95 వద్ద ఆల్-టైమ్ కనిష్ఠ స్థాయిని తాకింది. 2025లో ఇప్పటివరకు రూపాయి విలువ 3% తగ్గింది. దీంతో ఆసియాలో అత్యంత బలహీనమైన కరెన్సీగా రూపాయి మారింది. శుక్రవారం నాడు చైనీస్ యువాన్‌తో రూపాయిని పోలిస్తే రికార్డు కనిష్ఠ స్థాయికి చేరింది. అమెరికా భారత వస్తువులపై విధించిన భారీ సుంకాలు భారత ఆర్థికవృద్ధి, విదేశీ వాణిజ్యాన్ని దెబ్బతీస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ వారం అమెరికా భారత వస్తువులపై అదనంగా 25% సుంకం విధించింది, దీంతో మొత్తం సుంకం 50%కి చేరింది.

**జీడీపీ వృద్ధి తగ్గే అవకాశం**

ఆర్థికవేత్తల అభిప్రాయం ప్రకారం, ఈ టారిఫ్‌లు ఒక సంవత్సరం కొనసాగితే భారత్ జీడీపీ వృద్ధి 0.6% నుంచి 0.8% వరకు తగ్గే అవకాశం ఉంది. భారత్ అమెరికాకు చేసే ఎగుమతులు మొత్తం జీడీపీలో 2.2%. టారిఫ్‌ల కారణంగా దుస్తులు, జ్యువెలరీ వంటి కార్మిక ఆధారిత రంగాలు ఎక్కువగా నష్టపోతాయి. దీనివల్ల ఉద్యోగాలు తగ్గిపోయి, ఆర్థిక నష్టాలు పెరగవచ్చు.

## టాటా కొత్త వింగర్ ప్లస్ ఆవిష్కరణ




**ముంబయి**

ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ టాటా మోటార్స్ 9 సీటర్లతో కూడిన కొత్త టాటా వింగర్ ప్లస్‌ను విడుదల చేసింది. దీని ఎక్స్‌షోరూం ధరను రూ.20.60 లక్షలుగా ప్రకటించింది. ఇది వ్యాన్ స్టాఫ్ ట్రాన్స్‌పోర్టేషన్, ట్రావెల్, టూరిజం సెగ్మెంట్‌కు కోసం రూపొందించినట్లు ఆ సంస్థ తెలిపింది. ”వింగర్ ప్లస్ ప్యాసింజర్లకు ప్రీమియం అనుభవం, ఫ్లీట్ ఆపరేటర్లకు వాల్యూ ప్రాపోజిషన్ అందిస్తుంది. సెగ్మెంట్ లీడింగ్ ఎఫిషియెన్సీ, తక్కువ వ్యయంతో ఎక్కువ లాభాన్ని అందిస్తుంది. స్టాఫ్ ట్రాన్స్‌పోర్ట్ నుండి టూరిజం వరకు భారత మొబిలిటీ డైవర్సిటీకి సరిపోతుంది.” అని టాటా మోటార్స్ కమర్షియల్ వైస్ ప్రెసిడెంట్ ఆనంద్ ఎస్ తెలిపారు.

# స్పోర్ట్స్

## ఆరో పతకం ఆశలు ఆవిరి.. సింధుకు షాకిచ్చిన తొమ్మిదో సీడ్..!



బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్స్‌లో దూసుకెళ్తున్న పీవీ సింధు పోరాటం ముగిసింది. మహిళల సింగిల్స్‌లో పతకంపై ఆశలు రేపిన తెలుగు తేజం అనూహ్యగా క్వార్టర్ ఫైనల్లో ఓటమితో టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఉత్కంఠగా సాగిన పోరులో తొమ్మిదో సీడ్ పుత్రి కుసుమ వర్దానీ(ఇండోనేషియా) చేతిలో ఐదుసార్లు ఛాంపియన్ అయిన సింధు ఓటమిపాలైంది. దాంతో.. మరోసారి మెగా టోర్నీలో టైటిల్ సాధించకుండానే సింధు ఇంటిదారి పట్టింది. ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో జోరు చూపిస్తున్న సింధు క్వార్టర్ ఫైనల్లో చేతులెత్తేసింది. పదహారో రౌండ్‌లో రెండో సీడ్‌ను చిత్తు చేసిన ఒలింపిక్ విజేత.. ఇండోనేషియా షట్లర్ మర్దానీకి పోటీ ఇవ్వలేకపోయింది. తొలి సెట్‌లో ఆధిపత్యం చెలాయించిన వర్దానీ 21-14తో ముందంజ వేసింది. అయితే.. రెండో సెట్‌లో గొప్పగా పోరాడిన సింధు ప్రత్యర్థికి షాకిస్తూ 21-13తో సెట్ గెలిచింది. దాంతో, మ్యాచ్ మూడో సెట్‌కు వెళ్లింది. అయితే.. నిర్ణయాత్మక సెట్‌లో భారత షట్లర్ దూకుడుగా ఆడలేకపోయింది. ఫలితంగా 16-21తో సెట్‌తో పాటు సెమీఫైనల్ బెర్తును చేజార్చుకుంది సింధు. దాంతో, ఈ పోటీల్లో ఆరోసారి ఛాంపియన్‌గా నిలవాలనుకున్న ఆమె కలలు కల్లలయ్యాయి. ఈ టోర్నీలో భారత స్టార్ గతంలో ఒక స్వర్ణం, రెండు రజతాలు, రెండు కాంస్యాలు సాధించింది. జాంగ్ నింగ్ (చైనా) తర్వాత వరల్డ్ చాంపియన్‌షిప్స్‌లో అత్యధికంగా ఐదు పతకాలు గెలుపొందిన రెండో షట్లర్ సింధునే కావడం విశేషం.

**తనీషా, ధ్రువ్ జోడీకి చుక్కెదురు**

మిక్స్‌డ్ డబుల్స్‌లోనూ తనీషా క్రాస్టో, ధ్రువ్ కపిల జోడీ కూడా ఓటమితో టోర్నీ నుంచి నిష్క్రమించింది. పదహారో రౌండ్‌లో ఐదో సీడ్ జంటపై సంచలన విజయంతో ఆశలు రేపిన ఈ జోడీ సైతం క్వార్టర్ ఫైనల్లోనే వెనుదిరిగింది. శుక్రవారం హోరాహోరీగా జరిగిన పోరులో నాలుగో సీడ్ జంట చెన్ తంగ్‌జీ, తో ఇవీ(మలేషియా) చేతిలో పరాజయం పాలైంది భారత ద్వయం. దాంతో, ఈ టోర్నీలో పతకం గెలిచిన మూడో భారత జంటగా రికార్డు నెలకొల్పే అవకాశాన్ని చేజార్చుకున్నారు తనీషా, ధ్రువ్.

## హర్మన్‌ప్రీత్ హ్యాట్రిక్ గోల్.. చైనాను చిత్తు చేసిన టీమిండియా



: స్వదేశంలో జరుగుతున్న హాకీ ఆసియా కప్ లో భారత జట్టు బోణీ కొట్టింది. ఆరంభ పోరులో డిఫెండింగ్ ఛాంపియన్ చైనా కు షాకిస్తూ పాయింట్ల ఖాతా తెరిచింది టీమిండియా. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ హ్యాట్రిక్ గోల్స్‌తో చెలరేగగా ప్రత్యర్థిని చిత్తుగా ఓడించింది. సారథి జోరుకు జుగురాజ్ సింగ్ గోల్ కూడా తోడవ్వడంతో 4-3తో మ్యాచ్‌ను ముగించిన టీమిండియా గ్రూప్ ఏ నుంచి అగ్రస్థానంలో నిలిచింది. రాజ్‌గిర్ వేదికగా ప్రారంభమైన ఆసియా కప్‌లో భారత పురుషుల హాకీ జట్టు అదిరే ఆటతో చైనాను మట్టికరిపించింది. గ్రూప్ దశలోని తొలి పోరులో ఆట మొదలైన కాసేపటికే ప్రత్యర్థి జట్టు తొలి గోల్ చేసి ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అయినా సరే ఒత్తిడికి లోనవ్వని భారత బృందం టాప్ గేర్‌లో ఆడింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ చైనా డిఫెన్స్‌ను ఛేదిస్తూ హ్యాట్రిక్ గోల్స్ చేశాడు. చైనా ఆటగాళ్లు సైతం మరో రెండు గోల్స్ చేయడంతో స్కోర్లు సమం అయ్యాయి. ఉత్కంఠ నెలకొన్న వేళ.. జుగ్‌రాజ్ సింగ్ బంతిని గోల్ పోస్ట్‌లోకి పంపడంతో టీమిండియా ఆటగాళ్లు సంబురాలు చేసుకున్నారు. ఈ మెగా టోర్నీలో భారత జట్టు ఛాంపియన్‌గా నిలిస్తే ఈ ఏడాది జరుగబోయే ఎఫ్ఐహెచ్ హాకీ వరల్డ్ కప్ బెర్తు కైవసం చేసుకుంటుంది.

## కోట్లు పలికిన బ్రాడ్‌మన్ టెస్టు క్యాప్.. దీని ప్రత్యేకత తెలుసా..?




లెజెండరీ ఆటగాళ్ల వస్తువులను అపురూపంగా భావిస్తారు అభిమానులు. తమ స్టార్ క్రికెటర్ల గ్లోవ్స్, క్యాప్, బ్యాట్.. వంటి వాటిని వేలంలో భారీ ధరతో దక్కించుకుంటారు కొందరు. తాజాగా ఆస్ట్రేలియా వెటరన్ డొనాల్డ్ బ్రాడ్‌మన్ టెస్ట్ క్యాప్ రికార్డు ధర పలికింది. యాషెస్ సిరీస్ లో ఈ దిగ్గజ ప్లేయర్ ధరించిన ఈ గ్రీన్ క్యాప్ ను ఆ దేశంలోని జాతీయ మ్యూజియం 4,38,500 ఆస్ట్రేలియన్ డాలర్లు (భారతీయ కరెన్సీలో రూ.2 కోట్లు)కు సొంతం చేసుకుంది. సుదీర్ఘ ఫార్మాట్‌లో బ్రాడ్‌మన్ ధరించిన 11 క్యాపుల్లో ఇది ఒకటి. 1947-47 మధ్య జరిగిన యాషెస్ సిరీస్‌లో సారథిగా వ్యవహరించిన ఈ వెటరన్ ఈ క్యాప్‌తోనే మైదానంలోకి దిగాడు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఇంగ్లండ్‌తో జరిగిన మొదటి టెస్టు సిరీస్ ఇది. సంచలన ప్రదర్శనతో ప్రత్యర్థిని బెంబేలెత్తించిన కంగారూ టీమ్ 3-0తో సిరీస్ గెలుపొందింది. అందుకే ఈ క్యాప్‌ను ప్రత్యేకంగా, జాతి సంపదగా భావిస్తారు ఆస్ట్రేలియన్లు. రూ.2 కోట్లు వెచ్చించి మరీ ఈ స్పెషల్ దక్కించుకుంది కాన్‌బెర్రాలోని మ్యూజియం. ఈ మొత్తంలో మ్యూజియం నిర్వాహకులు సగం, రాష్ట్ర ప్రభుత్వం సగం డబ్బును క్రికెట్ ఆస్ట్రేలియాకు చెల్లించనున్నాయి. ‘ఆస్ట్రేలియాకు ఆడిన గొప్ప బ్యాటర్లలో ఒకడైన డొనాల్డ్ బ్రాడ్‌మన్ ఒకరు. ఆయన బ్యాగీ గ్రీన్ క్యాప్ మా దేశ సంపద. రెండో ప్రపంచ యుద్ధం మిగిల్చిన విషాదం నుంచి కోలుకోవడంలో ఆస్ట్రేయన్లకు క్రీడాకారులు పాత్ర మరవలేనది. మ్యూజియంలో ఈమధ్యే ప్రారంభించిన బ్రాడ్‌మన్ గ్యాలరీలో ఈ క్యాప్‌ను ప్రదర్శనకు ఉంచుతాం’ అని మ్యూజియం డైరెక్టర్ క్యాథరీన్ మెక్‌మహోన్ వెల్లడించింది.

శనివారం 30 ఆగస్టు 2025

తరంగాలు
Tharangalu Daily News Paper

# జటాధర' నుంచి శిల్పా శిరోద్కర్ ఫస్ట్ లుక్ రిలీజ్.



యువ కథానాయకుడు సుధీర్ బాబు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'జటాధర' . ఈ సినిమాకు వెంకట్ కళ్యాణ్ అభిషేక్ జైస్వాల్ సంయుక్తంగా దర్శకత్వం వహిస్తుండగా.. వెంకట్ కళ్యాణ్ కథనందిస్తున్నాడు. తెలుగు, హిందీ బైలింగ్యువల్ ప్రాజెక్ట్‌గా ఈ సినిమా రాబోతుంది. ఈ సినిమాతో బాలీవుడ్ బ్యూటీ సోనాక్షి సిన్హా టాలీవుడ్‌లోకి అడుగుపెడుతుంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ మూవీ ఇటీవల టీజర్‌ను విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకున్న విషయం తెలిసిందే. తాజాగా మూవీ నుంచి మరో పాత్రను పరిచయం చేశారు మేకర్స్. ఈ సినిమాలో బాలీవుడ్ నటి శిల్పా శిరోద్కర్ శోభ అనే కీలక పాత్రలో నటించబోతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా శోభ ఫస్ట్‌లుక్‌ని చిత్రబృందం విడుదల చేసింది. ఈ ఫస్ట్ లుక్ చూస్తుంటే.. శిల్పా చాలా రోజుల తర్వాత శక్తివంతమైన పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది.

# చీరలో సిగ్గు పడుతూ.. క్యూట్‌గా మెగాడాటర్ నిహారిక!

మెగా డాటర్ నిహారిక గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ బ్యూటీ సొంతం. ఈ అమ్మడు హీరోయిన్ తన లక్కు పరీక్షించుకొని, ఇప్పుడు నిర్మాతకగా మారి సక్సెస్‌తో దూసుకెళ్తుంది.ఈ బ్యూటీ మొదట యాంకర్‌గా చేసింది. తర్వాత ఒక మనసు సినిమాలో హీరోయిన్ గా చేసి తన లక్కు పరీక్షించుకుంది. ఈ మూవీలో ఈ అమ్మడు నటనకు మంచి మార్కులు పడ్డాయి. అంతే కాకుండా ఈ మూవీ ప్రేక్షకులను తెగ ఆకట్టుకుంది.అయితే ఈ సినిమా తర్వాత నిహారిక మూవీస్ చేస్తుందని అందరూ ఊహించారు. కానీ ఎవరూ ఊహించని విధంగా, ఈ బ్యూటీ మూవీస్‌కు గుడ్ బై చెప్పి నిర్మాతగా మారింది.కమిటీ కుర్రాళ్లు సినిమాను నిర్మించి మొదటి ప్రయత్నంలోనే మంచి సక్సెస్ అందుకుంది. నిర్మాతగా మారి మొదటి సక్సెస్‌తో ఎంజాయ్ చేస్తుంది. ఇక ఈ బ్యూటీ ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది.తాజాగా ఈ బ్యూటీ చీరలో సిగ్గు పడుతూ, పలు ఫొటోలకు ఫోజులిచ్చింది. అందులో ఈ అమ్మడు అందం, చూస్తే ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. ప్రస్తుతం ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.





## కిక్కేస్తున్న ఫరియా స్టన్నింగ్ లుక్స్.




# తను పక్కన లేకుంటే నిద్ర పట్టేదికాదు

'ఓ దశ వరకూ తల్లిదండ్రుల సహకారం ప్రతి ఒక్కరికీ అవసరమే. ఈ విషయంలో ఎవరూ మినహాయింపు కాదు..' అంటున్నారు అందాలభామ శ్రీలీల. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన తల్లితో తనకున్న అనుబంధాన్ని వివరించారామె. అలాగే కెరీర్ పట్ల తాను తీసుకున్న కొత్త నిర్ణయాన్ని కూడా తెలియజేశారు. 'చాలా చిన్న వయసులో నటిని అయ్యాను. ఆ టైమ్‌లో సినిమా ప్రపంచం ఎలా ఉంటుందో నాకు తెలీదు. అందుకే నాతో పాటు అమ్మ కూడా లొకేషన్‌కి వచ్చేది.అలాగే నా కథలు కూడా అమ్మే వినేది. నా సినిమాలను కూడా అమ్మే నిర్ణయించేది. ఈ కారణంగా ఆమె కెరీర్ చాలా నష్టపోయింది. ప్రస్తుతం నేను ఈ స్థాయిలో ఉన్నానంటే కారణం మా అమ్మ. కొన్ని నెలల క్రితం వరకూ కూడా అమ్మ పక్కన లేకుండా నిద్ర పోయేదాన్ని కాదు. ఇప్పుడిప్పుడే సోలో లైఫ్ అలవాటు చేసుకుంటున్నా. అది కూడా అమ్మ నిర్ణయమే. ఎప్పుడూ ఒకరిపై ఆధారపడ కూడదు అనేది అమ్మ ఫిలాసఫీ. నిజానికి ఇకపై నిర్ణయం నాదే అయినా.. ఫైనల్ డెసిషన్ మాత్రం అమ్మదే. వృత్తిపరంగా, వ్యక్తిగతంగా నా ప్రయాణాన్ని నేను చక్కబెట్టుకోవాలనేది అమ్మ ఆకాంక్ష. ఓ విధంగా మా అమ్మ నా బాధ్యతను పెంచింది.'అంటూ శ్రీలీల చెప్పుకొచ్చారు. రవితేజతో ఆమె నటించిన 'మాస్ జాతర' చిత్రం త్వరలో విడుదల కానుంది. అలాగే పవన్‌కల్యాణ్ 'ఉస్తాద్ గబ్బర్‌సింగ్'లోనూ శ్రీలీలే కథానాయిక. హిందీలో కూడా ఓ సినిమా చేస్తూ బిజీగా ఉన్నాది ఈ తెలుగందం.

# రామ్ చరణ్ 'పెద్ది' సాంగ్ షూట్‌కి జానీ మాస్టర్..


## నెటిజన్ల ఆగ్రహం




అగ్ర కథానాయకుడు రామ్ చరణ్, ఉప్పెన దర్శకుడు బుచ్చిబాబు సాన కాంబినేషన్‌లో 'పెద్ది' అనే సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. జాన్వీ కపూర్ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుండగా.. కన్నడ చక్రవర్తి శివరాజ్ కుమార్ ఈ సినిమాలో కీలక పాత్రలో నటిస్తున్నాడు. అయితే ఈ సినిమాలో మాస్ సాంగ్ షూటింగ్ ప్రస్తుతం మైసూరులో జరుగుతోంది. ఈ పాటకు ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ కొరియోగ్రాఫీ అందిస్తున్నాడు. అయితే ఈ పాటకు జానీ మాస్టర్‌ను ఎంచుకోవడంపై సోషల్ మీడియాలో నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో జానీ మాస్టర్‌పై లైంగిక ఆరోపణలు వచ్చి జైలుకి వెళ్లి వచ్చిన విషయం తెలిసిందే. అయితే లైంగిక ఆరోపణలు వచ్చిన వ్యక్తికి మళ్లీ సినిమా అవకాశం ఎలా ఇస్తారంటూ నెటిజన్లు విమర్శలు చేస్తున్నారు.ఈ వివాదంపై నెటిజన్లు స్పందిస్తూ.. ఒక వ్యక్తిపై లైంగిక వేధింపుల ఆరోపణలు, ముఖ్యంగా మైనర్‌కు సంబంధించినవి ఉన్నప్పటికీ, సినిమా పరిశ్రమలో అగ్ర నటులు వారికి అవకాశాలు కల్పిస్తున్నారని పలువురు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సినిమాల్లో నీతి, నిజాయితీ గురించి ఉపదేశాలు చెప్పే స్టార్స్, ఇలాంటి వ్యక్తులను ప్రోత్సహించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. ఇది కేవలం కళకు సంబంధించిన విషయం కాదని, సమాజంపై ప్రభావం చూపే అంశమని అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి నిర్ణయాలు సమాజానికి తప్పుడు సంకేతాలు పంపుతాయని, కళాకారులకు నైతిక బాధ్యత ఉండాలని నెటిజన్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఈ వివాదం సోషల్ మీడియాలో ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

# వరుణ్ ధావన్, జాన్వీ కపూర్ 'సన్నీ సంస్కారికి తులసి కుమారి' టీజర్ రిలీజ్

బాలీవుడ్ నటులు వరుణ్ ధావన్, జాన్వీ కపూర్‌లు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'సన్నీ సంస్కారికి తులసి కుమారి' . ఈ సినిమాకు శశాంక్ ఖైతాన్ దర్శకత్వం వహిస్తుండగా.. సాన్య మల్హోత్రా, రోహిత్ సరాఫ్, అక్షయ్ ఒబెరాయ్, మనీష్ పాల్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రొమాంటిక్-డ్రామాగా రాబోతున్న ఈ సినిమాను ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హిరూ జోహార్, కరణ్ జోహార్, అపూర్వ మెహతా, శశాంక్ ఖైతాన్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం అక్టోబర్ 02న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్.




Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**